# నాణ్యమైన విద్యకు పెద్దపీట


2వ పేజీలో...

అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇకపై స్టీలు పాత్రల్లో వంటావార్పు

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 5, ఆగష్టు 2025 | 16 పేజీలు


# పనిచేయని సిగ్నల్స్



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ పాలకవర్గం గడువు తీరింది. అధికారం అంత అధికారుల చేతుల్లోకి వెళ్ళింది. స్మార్ట్ సిటీ కోసం చేసిన పనులు శిథిలమవుతున్నాయి. మరో పక్క నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు అధికారులు కొత్త వ్యూహం రచించారు. పని చేయని సిగ్నల్స్‌కు పనిచేస్తున్నట్టు నమ్మించి బిల్లు కొట్టేసేందుకు అధికారులంతా ఏకమై, కుమ్మకైన తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

2వ పేజీలో...

## పరిమితికి మించి ఆదాయం...

## కాంట్రాక్టర్ బిల్లుల కోసం నయా స్కెచ్







# విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యకు పెద్దపీట

### అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇకపై స్టీలు పాత్రల్లో వంటావార్పు
### ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
### అలుగునూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు స్టీలు పాత్రలు అందజేత
### రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో దశలవారీగా అమలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్టీలు పాత్రల్లో వంటావార్పు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. పాఠశాలలో వంటకు కావలసిన స్టీలు పాత్రలను అందజేశారు. అంతకుముందు భోజనశాల, వంట గదులు, అల్పాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసి ఉదయం పాఠశాల అసెంబ్లీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అల్యూమినియం పాత్రల్లో ఆహారం నిల్వ ఉంచడం వల్ల కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయని, అందువల్ల రాష్ట్రంలోని సుమారు 700 గురుకులాల్లో స్టీలు పాత్రల్లో వంటవార్పును చేపట్టనున్నామని అన్నారు. మొట్టమొదటిగా కరీంనగర్ జిల్లా అలుగునూరులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభించామని తెలిపారు. స్టీలు పాత్రల కోసం ప్రతి పాఠశాల కు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. విద్యార్థుల, సంక్షేమం ఆరోగ్యం, బలవర్ధక ఆహారం నాణ్యమైన విద్యలే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, అన్ని రకాల సదుపా యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలుగునూరు సంక్షేమ పాఠశాల విద్యార్థులు దేశవ్యాప్తంగా పలు పేరు పొందిన విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం అభినందనీయమని తెలిపారు. అలుగునూర్ పాఠశాలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి మాట్లాడుతూ స్టీల్ పాత్రల్లో వంట వార్పు విధానాన్ని కరీంనగర్ లో ప్రారంభించామని, మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తామని పేర్కొన్నారు. అన్ని కురుకులాలకు అవసరమైన సిబ్బందిని కేటాయిస్తామని అన్నారు. విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫోన్ మిత్ర ను ఉపయోగించుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే ఫోన్ మిత్ర ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అలుగునూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పలు రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పట్టుదలతో చదవాలని సూచించారు. ఇక్కడ నిర్వహించిన విద్యార్థుల అసెంబ్లీ అద్భుతంగా ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పనిచేయని సిగ్నల్స్

### పరిమితికి మించి ఆదాయం...
### కాంట్రాక్టర్ బిల్లుల కోసం నయా స్కెచ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ మున్సిపల్ పాలకవర్గం గడువు తీరింది. అధికారం అంత అధికారుల చేతుల్లోకి వెళ్లింది. స్మార్ట్ సిటీ కోసం చేసిన పనులు శిథిలమవుతున్నాయి. మరో పక్క నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు అధికారులు కొత్త వ్యూహం రచించారు. పని చేయని సిగ్నల్స్ కు పనిచేస్తున్నట్టు నమ్మించి బిల్లు కొట్టేసేందుకు అధికారులంతా ఏకమై, కుమ్మక్కైన తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం......

**24 సెంటర్లలో 146కోట్లతో పనులు:**

నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీక్ష రించేందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని 5 ఏళ్లుగా ప్రతిపాదనలు పంపారు. చివరకు గడిచిన పాలకవర్గంను ఒప్పించి కమాండ్ కంట్రోల్ సెంటర్, నగరమంతట సిసి కెమెరాలు, ప్రధానకూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీసుకున్నారు. అనుకున్నదే తడవుగా కాంట్రాక్టర్ కు పనులు అప్పగించారు. ఏడాది పాటు కొనసాగిన పనులు రెండు నెలల క్రితం పూర్తిచేశారు. పనులను బట్టి బిల్లులు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం మారడంతో బ్రేక్ పడింది. అధికారులు కూడా మారడం, పాలకవర్గం గడువు కూడా ముగియడంతో బిల్లులు దక్కించుకునేందుకు అడ్డదారిలో వ్యూహం రచించినట్లు సమాచారం.

**మొత్తం 156 కోట్ల పనులు:**

ప్రధానంగా చూసినట్లయితే నగరంలో మొత్తం 24 సెంటర్లలో 85 సిగ్నల్స్ కోసం 335 కెమెరాలు, 174 ఆధునిక స్కానింగ్ కెమెరాలు, 40 మైక్ సిస్టంలు, 150 వైఫై లను ఏర్పాటు చేసేందుకు 146 కోట్లు అదేవిధంగా సిగ్నల్ పర్యవేక్షి చేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు కోసం మరో 10 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి, అనుమతులు పొందారు. ప్రభుత్వం అనుమతి రావడంతో 156 కోట్ల పనులను సదరు కాంట్రాక్టర్ ప్రారంభించి, అరకొరగా పూర్తి చేశాడు...

ట్రాఫిక్ సమస్యతో పాటు నేర నియంత్రణకు సిగ్నల్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేశారు. వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి పర్యవేంక్షి చేలా అన్ని ఏర్పాట్లు చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నట్లు ప్రకటించిన అధికారుల ఆశలకు అడ్డుకట్ట వేస్తూ సిగ్నల్స్ అనుకున్న స్థాయిలో పనిచేయలేదు. అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగిస్తూ పనిచేస్తాయని కాంట్రాక్టర్ కూడా హామీ ఇవ్వడంతో అంతా సజావుగా సాగుతుందని అనుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పనిచేయకపోవడంతో బిల్లులు నిలిపివేశారు. 156 కోట్లతో నేరరహిత నగరంగా మార్చాలన్న అధికారుల అంచనాలు తలకిందులయ్యాయి. అయితే చేసిన పనులకు రావాల్సిన 26 కోట్ల బిల్లుల కు కాంట్రాక్టర్ పెట్టిన ప్రతిపాదనలకు అధికారులు ఓకే చెప్పినట్లు తెలిసింది.

**నయా సిగ్నల్స్ నయా స్కెచ్:**

26 కోట్ల బిల్లులు వస్తె తప్ప మిగతా పనులు చేయలేమని కాంట్రాక్టర్ తెగేసి చెప్పడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు. అదే సమయంలో కాంట్రాక్టర్ కొత్త ప్రతిపాదన పెట్టారు. సిగ్నల్స్, సీసీ కెమెరాలు పనిచేస్తున్నట్టు నమ్మించి బిల్లు కొట్టేసేందుకు అధికారులంతా సహకరించాలని సూచన చేశాడు. కాంట్రాక్టర్ ప్రతిపాదన నచ్చడంతో పాటు కాసుల వర్షం కురుస్తుందని అధికారులు కూడా ఒకే చెప్పారు. ఇంకేముంది.. అనుకున్నదే ఆలస్యమన్నట్లు ఆచరణలో పెట్టారు. సిగ్నల్స్, సీసీ కెమెరాలు పనిచేయడం వల్ల ఇప్పటికే కోటికి పైగా చలానాలు విధించామని పోలీస్ అధికారులు సైతం ప్రెస్ నోట్ విడుదల చేయడం కొసమెరుపు. వరుసగా 3నెలల తరబడి పనిచేసినట్లు చూపిస్తే బిల్లులు తీసుకోవచ్చని అందులో ఎవరి వాటాలు వారికి ఇస్తామని చేసిన ప్రతిపాదన నచ్చడంతో ఈ దోపిడీకి రంగం సిద్ధం చేశారని విశ్వసనీయ సమాచారం. అరకొర పనులు చేసిన కాంట్రాక్టర్ బాగానే ఉన్నాడు... సహకరిస్తామని చెప్పిన అధికారులు బాగానే ఉన్నారు.. పన్నుల వేస్తూ ముక్కుపిండి చలాన్లు వేస్తున్న అధికారులు ప్రజల జేబులు ఖాళీ చేస్తూ బిల్లు పెట్టడం కాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.. ఇప్పటికైనా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.. అంతేకాకుండా కాంట్రాక్టర్ ఎవరెవరికీ ఎంత లంచం(వాటా) ఇవ్వడానికి ఒప్పందం కుర్చుకున్నాడో లెక్కలు తేలాల్సి ఉంది.





# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వైద్యాధికారి, ఇంటర్మీడియట్ అధికారి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నులిపురుగుల ప్రభావం, వ్యాధి లక్షణాలు, నివారణ తదితర వివరాలను తెలిపే పిపిటిని పాఠశాలల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులను కూర్చోబెట్టేందుకు బెంచీలు లేదా మ్యాట్లను ఉపయోగించాలన్నారు. ఏ పాఠశాలలోనూ బెంచీలు, ఫర్నిచర్ ను వృధాగా ఉంచరాదని ఆదేశించారు. పాఠశాలల్లో ఫర్నిచర్ అధికంగా ఉంటే విద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని, వారు మరో పాఠశాలకు కేటాయిస్తారని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడీలను పర్యవేక్షించాలని, పర్యవేక్షణ లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన టార్గెట్ ని పూర్తి చేయాలని అన్నారు. ప్రజావాణికి 290 దరఖాస్తులు : సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి 290 దరఖాస్తులు వచ్చాయి. అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వాటి పరిష్కారం కోసం జిల్లా అధికారులకు బదిలీ చేశారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**విద్యార్థుల ఆర్ట్ క్రాఫ్ట్ మేళా సందర్శన:**

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన క్రాఫ్ట్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కలెక్టర్ కు కట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# యూనిసెఫ్ సహకారం అవసరం

కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త: జిల్లాలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి యూనిసెఫ్ సహకారం అవసరమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో యూనిసెఫ్ బృందంతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, సుస్థిర పారిశుద్ధ్యం, పరిశుభ్రత తదితర అంశాలతో పాటు జాతీయస్థాయిలో స్వచ్ఛత హరిత పాఠశాలల ర్యాంకింగ్ మెరుగు పరిచేందుకు సహకారం అవసరమన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, అంగన్వాడి శాఖలలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు యూనిసెఫ్ సహకారం ఉంటుందని బృందం సభ్యులు తెలిపారు. జిల్లాలో యూనిసెఫ్ సహకారంతో చేపట్టిన పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను గురించి ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ వివరించినందున కలెక్టర్ ను యూనిసెఫ్ బృందం సన్మానించింది. ఈ సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్, ఫణీంద్ర, జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్తలు రమేష్, వేణు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ అందజేయాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఇందిరమ్మ ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందజేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కు తరలివెళ్లారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేదలు జీవన్ రెడ్డి కి లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నాం.. కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు..మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి..మా ఇల్లు మాకు కావాలి అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొర పెట్టుకున్నారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్ కు అందజేశారు.అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు.అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి.వివిధ దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు.3500 ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు.పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు.2008 లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించినం.4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇళ్ల లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారు.ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టినం.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడం తో నిరాశ్రులయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, ఇళ్ల మంజూరి లో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇళ్లలో 1611 ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయి..ప్రభుత్వంవిద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం కోసం నిధులు కేటాయించిందిడబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు.3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయి.. ఎన్నికలకు ముందుగా ఎంటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారు.సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు.3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉంది.పాఠశాల , ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలి.తాత్కాలికంగా పాఠాశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి.ప్రార్థన మందిరాల కోసందాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉంది. ఆలయ నిర్మాణం, మసీదు, చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.అర్బన హౌసింగ్ కాలనీ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ దుర్గయ్య గాజుల రాజేందర్ మన్సూర్, తధాలు ఉన్నారు

# పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్యాయత్నం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన పంజాల కృష్ణ అనే యువకుడు ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల ప్రకారం... కృష్ణ హుజురా బాద్ కు చెందిన వనం హరీష్ అనే వ్యక్తికి 25 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడని, గత 15 నెలలుగా అసలు, వడ్డీ ఇవ్వడం లేదని, ఇటీవల డబ్బుల కోసం అడగగా నేను ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని హరీష్ అనడంతో తను ఇవ్వాల్సిన వారికి సమాధానం చెప్పుకోలేక మనస్థాపానికి గురై హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్ లో ఆదివారం రాత్రి సెల్ఫీ వీడియో తీసి తన చావుకు హరీష్ కారణమని, అతని దగ్గర డబ్బులు వసూలు చేయాలని, తన కుటుంబ సభ్యులకు తెలుపుతూ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. పురుగుల మందు తాగి చావు బతుకుల మధ్య ఉన్న కృష్ణను వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అతని పరిస్థితి విషమంగా ఉండడంతో అతడిని జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా కృష్ణ భార్య హర్షిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన పూర్వపరాలను విచారిస్తున్నారు.

# మల్యాల లో వ్యక్తి ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుంద ఆది రెడ్డి (59) బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, ఆదిరెడ్డి నిర్వహిస్తున్న లారీ బిజినెస్ లో నష్టాలు రావడంతో గత కొన్ని రోజులుగా మానసికంగా బాధపడుతుం డేవాడని ఇదే విషయాన్ని మనసు పెట్టుకొని ఆదివారం రాత్రి ఇంట్లో అందరూ పడుకున్న తర్వాఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి లుంగితో ఉరి వేసుకున్నట్లు, సోమవారం తెల్లవారుజామున అతని భార్య లేచి చూసేసరికి ఉరి వేసుకున్నట్లు కనిపించగా వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు, మృతుని పెద్ద కుమారుడైన విక్రమ్ ఫిర్యాదున్నరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

## రూ.17350లు స్వాదీనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు సోమవారం దాడి చేసి,ఆరుగురిని అదుపులోకి తీసుకుని,రూ.17350/ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పేకాట ఆడుతున్న వారి వద్ద 7 మొబైల్ ఫోన్స్,5 బైక్స్ సీజ్ చేసినట్లు తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ఇబ్రహీంపట్నం పోలీసులకు తదుపరి చర్యల నిమిత్తం అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈదాడుల్లో సీసీఎస్ ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ రమేశ్,ఖాసీం,ఆకాష్,సాజిద్ లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# గొర్రెల దొంగలు పట్టివేత

## -సీఐ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త కోనరావు పేట:



కోనరావుపేట మండలం నిజామాబాద్ శివారులో గొర్రెల దొంగతనం చేసే నిందితులనుపట్టుకోవడంలో పోలీసులు కీలక పాత్రపోషించారు. సోమవారం కోనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు – బండి అశోక్, కెంగర్ల చందు – అనుమానాస్పదంగా ఫ్యాషన్ ప్రో వాహనంపై ప్రయాణిస్తున్న విషయాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఇటీవల ఇల్లంతకుంట, చందుర్తి కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గొర్రెల దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి రెండు గొర్రెలు, రెండు గొర్రె పిల్లలు, ఒక పొట్టేలు మరియు వారు ఉపయోగిస్తున్న ద్విచక్రవాహనంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి గురైన మొత్తం విలువ సుమారు రూ. 48,000వేలు. అలాగే మిగిలిన గొర్రెలను పత్రి నర్సింహులు అనే వ్యక్తికి రూ. 50,000కు అమ్మి, ఆ డబ్బును స్వార్థ ప్రయోజనాల కోసం ఖర్చు చేశామని నిందితులు వెల్లడించారు. ఈ దొంగతనం కేసు ఛేదనలోచురుకుదనాన్ని ప్రదర్శించిన ఎస్ఐతో పాటు, పోలీస్ కానిస్టేబుళ్లు రవి, విశాల్, జగన్‌లను చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు ప్రత్యేకంగాఅభినందించారు.

# 96 ట్రిప్పుల ఇసుక సీజ్...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామ శివారులో గల సర్వే నంబర్ 222 లో గల భూమి లో అక్రమంగా నిలువ ఉన్న సుమారు 96 ట్రాక్టర్ ట్రిప్పులను మండల రెవెన్యూ అధికారులతో కలిసి సీజ్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

## - ఇసుక ట్రాక్టర్ పట్టివేత... కేసు నమోదు

వీణవంక మండలం చల్లూరు మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అదే గ్రామానికి చెందిన శివరాత్రి టిఎస్ 22 టి 0232 నెంబర్ గల ట్రాక్టర్ లో తరలిస్తుండగా, పట్టుకొనే ప్రయత్నంలో విధులకు ఆటంకం కలిగించినందున ట్రాక్టర్ యజమానితో పాటు డ్రైవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# గడ్డి మందు తాగి యువకుడు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన కొమిరె నర్సింహులు కుమారుడు రాజ్ కుమార్ గడ్డి మందు తాగి మృతి చెందడంతో విషాదఛాయాలు అలుముకున్నాయి. వివరాల ప్రకారం... రాజ్ కుమార్ తల్లిదండ్రుల మాట వినకుండా కూలి పనులు చేయడానికి నిరాకరించి, స్నేహితులతో ఆటలాడుతూ తిరుగుతుండేవాడని, ఈ విషయంలో తల్లిదండ్రులు అతనికి మందలించగా, అతను మానసిక ఒత్తిడికి గురవడంతో ఆదివారం గుండేడు శివారు లో కాలువ ప్రక్కన గుర్తు తెలియని గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వెంటనే అతడిని ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. ఈ సంఘటనపై తండ్రి నర్సింహులు పోలీసులకు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## కోరుట్ల కోట బురుజులు, వాటి స్థలాలను ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

కోరుట్ల, ప్రభాతవార్త : చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులు కోనేరును కాపాడాలని, మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలంలో చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరసిల్లున కోట బురుజుల స్థలాలు ఈరోజు అన్యాక్రాంతం అవుతు అక్రమ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని వాటిని రక్షించి ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు.సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు. కోట బురుజులకు సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమద్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్,



అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎండి మోలానా,భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాలకు కేరాఫ్ గా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

### పోలీసులను కార్యకర్తలుగా వాడుకున్నది కల్వకుంట్ల కుటుంబం



**కోరుట్ల, ప్రభాతవార్త :** అబద్దాలకు కేరాఫ్ గా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ నిలుస్తున్నాడని, పోలీసులను కార్యకర్తలుగా వాడుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎక్స్ వేదికగా ఆరోపించడం, ఈ విషయంపై డిజిపి కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలపడం విడ్డురంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అందరికీ స్వేచ్ఛను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని, గత ప్రభుత్వ లాగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రజా ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. మీ ప్రభుత్వం లో అప్పటి ప్రతి పక్ష నాయకులు అయిన మా నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లను కాళేశ్వరం ప్రాజెక్టు చూడటానికి వెళ్లిన అడ్డుకున్నది మీ ప్రభుత్వమని, కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసారని ఆయన గుర్తు చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజల్ని పక్కదోవ పట్టించడం కోసం లేనిపోని ఆరోపణలు ప్రభుత్వం పై చేయడం మానుకోవాలన్నారు. యూరియా పంపిణీకి జింక్ కొనుగోలుకు ముడిపెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులను పెడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సుమారు 2166 మెట్రిట్ టన్నుల యూరియాను అధికంగా జూలై 31 నాటికి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిజంగానే పోలీసు వ్యవస్థను వాడుకోవాలనుకుంటే మీ బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకొని అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు.

## ఉమెన్ లీడర్ షిప్ నేషనల్ అవార్డు కు ఎంపికైన సాయిశ్వరి

**కోరుట్ల, ప్రభాతవార్త :** లీడర్షిప్ నేషనల్ అవార్డు 2025 సంవత్సరానికి గాను తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఆఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మ్యాకల సాయిశ్వరి ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ సభ్యులు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బిఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పక్షాన హైదరాబాద్లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 5న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్లో ఈ అవార్డులను



అందజేయనున్నట్లు తెలిపారు. సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుడిచ్చేరి రాష్ట్రాల నుంచి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఏ కాన్ఫరెన్స్ కి హాజరు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ అనుమండ్ల విష్ణు, అవార్డు ఎలక్షన్ కమిటీ మెంబర్ వెంకటేశం, విజయ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు

## సౌత్ ఇండియా డబ్ల్యూఎఫ్ఎస్ కెఓ కరాటే ఛాంపియన్షిప్ 2025లో గ్రీన్ వుడ్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాలోని ఈ నెల 3న సందేశ్ కరాటే అకాడమీ ఆధ్వర్యములో సౌత్ ఇండియా డబ్ల్యూఎఫ్ఎస్ కెఓ కరాటే ఛాంపియన్షిప్ 2025 కరాటే టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా అబ్దుల్ ముక్సిత్(గోల్డ్ కుమితే), శైమ మెహ్రీన్(గోల్డ్ కుమితే), అఫీరా ఖానం(గోల్డ్ కుమితే), అబ్దుల్ ముజీల్ (గోల్డ్ కుమితే), మహమ్మద్ అబుజర్(గోల్డ్ కుమితే), షేక్ అమన్(గోల్డ్ కుమితే),అబ్దుల్ ఆది లు ప్రతిభ కనబరిచారు. ఈ కరాటే టోర్నమెంట్ లో సర్టిఫికెట్స్, మెడల్స్ సాధించిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులను ఆర్డీవో జీవాకర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోయిజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పనిముట్ల రాయితీ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### ఉమ్మడి మేడిపల్లి మండల వ్యవసాయ అధికారి షాహిద్ ఆలీ



**భీమారం,మేడిపల్లి, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రైతులకి రాయితీపైన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ పైన అందజేయనున్నారు. ఈ పథకానికి సన్న, చిన్నకారు, మహిళా రైతులు అర్హులని, సన్న, చిన్న కారు, ఎస్సీ ఎస్టీ రైతులకు, మహిళా రైతులకు 50!! సబ్సిడీ పైన ఈ వ్యవసాయ పనిముట్లను అందించ నున్నారన్నారు. మిగతా రైతులకు 40 శాతం సబ్సిడీ పైన పనిముట్లు అందించనున్నామని, కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో గాని, వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కోరుట్ల వార్త

## అమ్మ పాలు బిడ్డలకు అమృతం లాంటిది

### సూపర్ వైజర్ భారత లక్ష్మి



**మేడిపల్లి, ప్రభాతవార్త :** అమ్మ పాలు బిడ్డలకు అమృతంలాంటి దని సూపర్ వైజర్ భారతలక్ష్మి అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాలు కొండాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ భారతలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువులకు పరిపూర్ణమైన పౌష్టికాహారం అందుతుందని,రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలు ఆమె వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, రేణుక రేఖ,ఆశా వాణి, కార్యదర్శి ఇసాక్, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆన్లైన్ శిక్షణ ప్రారంభం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐఐటి మద్రాస్ ద్వారా విద్యార్థులకు స్కూల్ కనెక్ట్ కార్యక్రమం ద్వారా ఆన్లైన్ కోర్సులో ప్రారంభించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు ఆధునిక సాంకేతికత పరిచయం చేయడం భవిష్యత్తులో విద్యార్థులకు ఆవిష్కర్తగా తీర్చిదిద్దాలని ఆశయంతో 8 వారాల ఆన్లైన్ కోర్సు ప్రవేశపెట్టారు. ఈ పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు డాటా సైన్స్, వెబ్ ఆర్కిటెక్చర్, వెబ్ డిజైన్ విభాగాల్లో శిక్షణ పొందుతారు. పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు చందా నాగరాజు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా నామినేట్ అయ్యారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చావ్లా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని రూ. 21వేల 500లు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలనీ, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధుసుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డి ఆర్ డి ఓ రఘు వరన్, డిపిఓమధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలి

**-రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదం**

**-పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 1, 2 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా అంగన్వాడి టీచర్లు గర్భిణీలకు బాలింతలకు ముర్రుపాలు తల్లిపాల ప్రాముఖ్యతను తల్లి బిడ్డకు సరైన పద్ధతులలో పాలు ఇచ్చే విధానాలను వివరించడం జరిగింది 7నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతంను కేక్ లడ్డు బిస్కెట్లు గా తయారు చేసే పద్ధతులను తల్లులకు అవగాహన కల్పించారు అనంతరం ఆరు నెలల నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం జరిపించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మారాణి జమున,శైలజ ఆశ కార్యకర్త హేమలత గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి

**-రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామగుండం రామ్మూర్తి**

*కాళేశ్వరం, ఆగష్టు 4, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మడంలంలోని కాళేశ్వరంలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యాం ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామగుండం రామ్మూర్తి తను విద్యాబోధన చేసి పదవి విరమణ పొందిన పాఠశాలకు రూ.10,000/- విలువైన టై, బెల్ట్, మొదటి తరగతి వరకు విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల చూచిరాత కాపీలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పిల్లలు ఉన్నత ఆశయాలను కలిగి ఉండి ఊరికి తాము చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని చెప్పారు.

# ఆరోగ్య శాఖ సమస్త సిబ్బంది అందుబాటులో ఉండాలి..

**-ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణాధికారి**

**డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి**

**-బొప్పారంలో డెంగ్యూ పాజిటివ్ గృహం సందర్శన**

*కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బొప్పారం గ్రామాన్నిఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షనాధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. బొప్పారం గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఏల అర్వా గృహాన్ని సందర్శించారు. పేషంట్ యొక్క రిపోర్టు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటి పరిసరాలను, గ్రామ పరిసరాలను కూడా పర్యవేక్షించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, ఫార్మసిని సందర్శించారు. పేషంట్లకు అందుతున్న సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సందర్శన కార్యక్రమంలో వారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ అధికారిణీ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక, డాక్టర్ హారిక, వైద్య సిబ్బంది ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మిపూర్ గ్రామంలో సోమవారం రోజున మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సొంత ఇంటి సౌకర్యం ఏర్పడుతుందని గత 10 సంవత్సరాల నుండి ఒక్క ఇళ్లు నిర్మించలేదున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది లబ్దిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని తొందరా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని తెలిపారు

## పుట్టిన శిశువుకు తల్లి పాలు తప్పనిసరి

*కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*

మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం సెక్టార్‌లో గల అంకుషాపూర్, బయ్యారం అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలల లోపు ఎలాంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ద్రవపదార్థాలు ఇచ్చినట్లయితే నీళ్ల విరోచనాలు, న్యూమోనియా శ్వాసకోశ జబ్బులతో పిల్లలు ఇబ్బంది పడటం జరుగుతుందని తెలిపారు. ఉబకాయానికి లోనవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తల్లిపాలు ఇవ్వకపోవడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్, అండాశయం క్యాన్సర్ భారిన పడడం జరుగుతుందన్నారు. కావున బిడ్డకు తప్పకుండా తల్లిపాలు పట్టించాలని చెప్పారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు అన్నప్రాసన చేపించి బిడ్డకు అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమానికి సెక్టార్ సూపర్ వైజర్ కే.శివరాణి, స్వచ్ఛంద సంస్థ ప్రథమ్ ఎన్జీవో సమ్మయ్య, అంగన్వాడీ టీచర్స్ హైమావతి, షాహెద, శ్రీలత, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందేలా కృషి

**-పేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం**

**-కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువాడి నర్సింగరావు**

మల్లాపూర్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తోని పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువాడి నరసింహారావు అన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఇంటి సోమవారం ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే పథకం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు అన్నారు వ్యక్తం చేస్తున్నారు అనంతరం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అలాగే మండలంలోని నడుకుడా మొగిలిపేట ఓబులాపూర్ సంఘం శ్రీరాంపూర్ కొత్తగా పెల్లి మల్లాపూర్ బాల్కొండ గొర్రెపల్లి గ్రామం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు కోటి 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మన బన



తరపున పుష్పలత నర్సయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వెలాల జలపతి రెడ్డి, నాయకులు నల్ల రాజన్న మైపాల్ రెడ్డి మల్లయ్య సిరిపురం రవీందర్ రాజేందర్రెడ్డి నల్ల బాపురెడ్డి ఎట్టె నారాయణ మైపాల్ జమాల్ లక్ష్మణ్ ఆనందు చాలా లింక్ అన్న మరిపెల్లి మల్లయ్య ఆనంద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై పోరాటం చేస్తాం

**-యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్**


చందుర్తి ఆగస్టు 4 ప్రభాతవార్త:



బీసీ రిజర్వేషన్ బిల్లుపై కేంద్రంతో పోరాటం చేస్తామని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు, ఈనెల ఆరవ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ తో కలిసి వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో నాయకులు బీసీ యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు,. సోమవారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి బిసి రిజర్వేషన్ ఆమోదించడమే లక్ష ్యంగా చేపట్టనున్న ధర్నాలో పాల్గొంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల చిరకాల వాంఛ అయిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని న్యాత నవీన్ డిమాండ్ చేశారు. లేకుంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తరలి వెళ్లిన వారిలో సందెల శశికుమార్, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మూడపల్లిలో పంటల సాగుపై ప్రదర్శన

చందుర్తి,ఆగస్టు 04 ప్రభాతవార్త



గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవం, పంటల సాగు విధానాల పై ప్రాజెక్టు రీసెర్చ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ అనుబంధ మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల విద్యార్థినిలు సాగు పంటలు,గ్రామీణ వ్యవసాయ స్వరూపం పై అధ్యయన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిలో ఉన్న లోపాలను గుర్తించి నివారణ పై అవగాహన కల్పించారు. పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలు ఇచ్చారు. విశ్లేషణాత్మక విధానాలతో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వరూపాన్ని తెలియపరిచే మ్యాపింగ్ ప్రదర్శన అందించిన విద్యార్థినిలను పలువురు రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థులు,రైతులు, గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దంచికొట్టిన భారీ వర్షం

**-మత్తడి పోస్తున్న చెరువులు, కుంటలు**

**-రైతన్నల సంతోషం**

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై రోజులు గడిచినప్పటికి ఇప్పటి వరకు ఏకదాటిగా భారీ వర్షం నమోదు కాలేదు. ఇటీవల కురిసిన మోస్తారు వర్షాలే కురిసాయి. అలాంటిది రాత్రికి రాత్రే మండలంలో కుండపోత వాన కురిసింది. ఆదివారం అర్ధరాత్రి మొదలైన వర్షం ఓ గంట పాటు కురుస్తూనే ఉంది.

-మత్తళ్లు పోస్తున్న చెరువులు... కుంటలు...

కాగా మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, పొంగి ప్రవహించాయి. సోమవారం ఉదయం ఎటు చేసిన వరద నీరే ప్రవహిస్తుంటంతో మండల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఇన్ని రోజుల వర్షం ఒక రాత్రి కురిసిందంటూ ఆశ్చర్యపోయారు. గత నాలుగు రోజులుగా ఉక్కపోత ఎండతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు భారీ వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని కోపాకుల, ముగ్ధుంపురం, అమీనాబాద్ వంటి ప్రధాన చెరువులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువులు కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. ముగ్ధుంపురం ఊర చెరువు మత్తడి నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై ఉన్న లోలెవల్ వంతెనను తాకుతూ వెళ్లాయి. అలాగే పాఖాల వట్టెవాగు మండలంలో ఉదృతంగా ప్రవహిస్తుంది.

-రైతన్నల సంతోషం....

కాగా ఒక్కసారిగా కుండపోత వర్షం కురియడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే వరినాట్లు పూర్తి చేసుకున్న రైతులు పంటలపై దిగులు పడ్డారు. అలాంటిది ఒక్కరాత్రే కురిసిన వర్షంపై రైతులు పంటల సాగుపై భరోసగా ఉండిపోయారు. ఎటుచూసిన వరద నీరు ప్రవహిస్తుంది.

-భిన్నంగా కనిపిస్తున్న వాతావరణ పరిస్థితులు....

కాగా రోజు రోజుకు వాతావరణంలో బిన్నమైన వాతావరణం కనిపించడంతో ప్రజలు హైరానా పడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఉక్కిరి బిక్కిరి ఎండతాపం పెరిగిపోయింది. అలాంటిది భారీ వర్షం కురిసినప్పటికి సోమవారం పగటి పూట వాతావరణం విచిత్రంగా ఉండిపోయింది. ఇది వర్షాకాలమా వేసవి కాలమా అన్నట్లుగా కనిపించడంతో ప్రజలు తేరుకోలేక పోతున్నారు. వర్షం పడ్డప్పుడే చల్లగా మిగతా సమయంలో ఉక్కపోత ఉండటం విచిత్రంగా ఉందంటున్నారు. కాగా మండలంలో 70.6 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

## మురికి నీరు కూపంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

పట్టణంలోని వరంగల్ రోడ్డులో నందిని దాబా సమీపంలో ఉన్న మురికి నీటి గుంటతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ గుంతను పూడ్చివేయాలని బిఆర్ఎస్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ కోరారు. గుంతలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతం అవుతున్నాయని అదేవిధంగా గుంతలోకి మురికి నీరు రావడంతో దుర్గందమైన వాసన వస్తుందని ఈ గుంత నుంచి పక్కషాపులోకి నీరు పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై శానిటరి ఇన్స్పెక్టర్ మున్సిపల్ కమీషనర్కు తెలిపినప్పటికి స్పందించడం లేదన్నారు.

మెట్‌పల్లి వార్త

## ఐకెపి ఏపీఎంను సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్, ప్రభుత్వ వార్త:



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో సోమవారం ఇబ్రహీంపట్నం మండల ఇందిరా క్రాంతి పథం ( ఐకేపి) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపిఎం) ఏ.శంకర్ ను కళాశాలసిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, మహిళా సంఘాల అభ్యున్నతి కోసం శంకర్ చేసిన కృషి ప్రశంసనీయమని,ఇటీవలే కోరుట్ల నుంచి ఇబ్రహీంపట్నం మండలంకు బదిలీపై వెళ్ళారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ మనోజ్ కుమార్,అంజయ్య, శ్రీకాంత్,దశరథం లతో పాటు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

చందుర్తి ఆగస్టు 4 ప్రభాతవార్త:




స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గడపగడపకూ బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బిజెపికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొంచెట్టి రాకేష్, మర్రి మల్లేశం, మేడిశెట్టి శ్రీహరి, లోలపు శేఖర్, సిరికొండ తిరుపతి, హన్మయ్య చారి, ఓరుగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మట్లాడుతూ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యేదొంతి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

## నేతన్నలు ఆధునిక పద్ధతిలో వస్త్ర వ్యాపారంలో ఎదగాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

నేతన్నలు అధునాతన పద్ధతిలో వస్త్ర వ్యాపార రంగంలో ఎదగాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. నాగుల మల్లయ్య 38వ స్మారక పురస్కార ప్రధానోత్సవంను సోమవారం పట్టణంలోని టౌన్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతన్నలకు నేతన్నల కు సబ్సిడీ అందజేస్తుందన్నారు. రైతన్నలు నేతన్నలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాగుల మల్లయ్య బీసీ బిడ్డగా సమస్యలపై పోరాడిన నాయకుడని అన్నారు. నాగుల మల్లయ్య ను స్మరించుకుంటూ వారి కుటుంబం ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని పిగుర్తించి పురస్కారాలను అందజేయడం సంతోషకరమన్నారు. సిరిసిల్ల పట్టణంలోని నేత కళాకారుడి హరి ప్రసాద్ కలను గుర్తించి నాగుల మల్లయ్య స్మారక అవార్డును అందజేయడం ఎంతో ఆనందదాయకమన్నారు.



సమాజంలోని సామాజిక రుగ్మతలను దృష్టిలో పెట్టుకుని గుర్తించి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలను అందజేయడం జరుగుతుందన్నారు. సిరిసిల్ల ప్రఖ్యాతను దేశవ్యాప్తంగా తీసుకెళ్లడం జరిగింది అని హరిప్రసాద్ ని గుర్తించి అవార్డును అందజేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, స్వరూప, నాగుల సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ తరలిన కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట, ప్రభాతవార్త

:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు సోమవారము ఢిల్లీ తరలి వెళ్లారు. ఈ నెల 5,6,7 తేదీలలో జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన, ధర్నా కార్యక్రమంలో భాగంగా నాయకులు తరిలారు. తరలిన వారిలో మాజీ ఎంపీటీసీ మేర్గు నాగభూషణం, యెల్లె బాలకృష్ణ, ఒరగంటి నర్సింలు, దేవిశెట్టి రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం 189 అర్జీలను స్వీకరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని శంకరయ్య, లస్మయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన 28 గుంటల వారసత్వ భూమిని లస్మయ్య కొడుకు రవి శంకరయ్యకు తెలియకుండా 2016లో ధరణిలో పట్టా చేసుకున్నాడు. దీంతో శంకరయ్య గత ఏడాది కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వారసత్వ భూమిపై విచారణ చేసి ఇద్దరికీ సమానంగా పంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను సిరిసిల్ల ఆర్డీఓకు పంపగా,



అక్కడ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో శంకరయ్య ఫిర్యాదు చేయగా, వెంటనే సిరిసిల్ల ఆర్డీఓను పిలిచి తానూ ఆదేశించినా భూ సమస్యను పరిష్కరించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన పంతం నర్సవ్వ కు సీఎం సహాయనిధి ద్వారా రూ. 15వేల చెక్కును కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు సోమవారము వారికి అందజేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, మాజీ సర్పంచ్ సుతారి బాలరాజ్, బిఆర్ఎస్ నాయకులు పాప గారి వెంకట స్వామి గౌడ్, బండ రమేష్, పిట్ల బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు. .

# మార్కెట్ సముదాయం నిర్మించాలని ధర్నారాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలో మార్కెట్ సముదాయం నిర్మించాలని కోరుతూ కూరగాయల వ్యాపారస్తులతో కలిసి బిజెపి నాయకులు సోమవారము ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిలోని అమరవీరుల స్థూపం ఎదుట కూరగాయలతో బైఠాయించారు. ప్రతిరోజు మండల కేంద్రంలో జరిగే కూరగాయలు విక్రయాలు సముదాయం లేక పండించిన రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన చేశారు. గత పంచాయతీ పాలకవర్గం తీరుపై మండిపడ్డారు. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొంది, అధునాతన మార్కెట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేయగా అప్పటి ఐటి శాఖ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ భూమి పూజ నిర్వహించడం జరిగిందని అన్నారు. శిలాఫలకాలకి మార్కెట్ సముదాయానికి పరిమితమైందన్నారు. గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చి ఆ స్థలంలో అధునాతన మార్కెట్ సముదాయాన్ని నిర్మిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి నేటికీ సముదాయ నిర్మాణానికి నోచుకోవడం లేదని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తుండి సముదాయ నిర్మాణంలో ప్రభుత్వం



విఫలమైందని మండిపడ్డారు. తక్షణం మార్కెట్ సముదాయం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్, జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ, ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు పత్తి స్వామి, డాక్టర్ సత్యనారాయణ, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలనీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ స్వామి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండలలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఇంటింటికి బిజెపి అనే నినాదముతో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.పేద ప్రజలకు అండగా ఉంటూ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి ఎనలేని కృషి చేస్తుందని ప్రజలకు విన్నవించారు.పేద ప్రజలకు ప్రతినెల ఉచిత బియ్యం, భూమి ఉన్న ప్రతి రైతుకు కిసాన్ సమ్మాన్ నిధి నుంచి 2 వేల రూపాయలు,మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు,గ్రామాలలో వీధి దీపాలు,సిసి రోడ్లు మరియు స్మశాన వాటికలు,పల్లె ప్రకృతి వనాలు,అలాగే రైతన్నలకు సబ్సిడీ కింద ఎరువులు లాంటి ఎన్నో పథకాలు బిజెపి అందుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్,ఉపాధ్యక్షులు గుంటి మహేష్, చిమ్మనగొట్టు శ్రీనివాస్,దండవేణి రజినీకాంత్, అశోక్,దుద్దెడ రాజు,కొలనూరు ముత్తక్క,గౌరవేణి శ్రీనివాస్, గొడుగు రాజు,హరీష్,మధు పాల్గొన్నారు.

## వల్లంపట్లలో సాధారణ గ్రామ సభ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం సాధారణ గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఆదాయ వ్యాయాలు గూర్చి వివరించారు.అంతే కాకుండా గ్రామములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయులు దొడ్ల రేఖ, చిత్ర రేఖ,ఆశా కార్యకర్త శ్యామల,కారోబార్ అరుణ, నాయిని రమేష్,నేరెళ్ల విజయ్ తదితరులు ఉన్నారు.



## యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు గురి కావద్దు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

గ్రామీణ యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి కుటుంబాలని గుల్ల చేయకూడదని రూరల్ సి ఐ మొగిలి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే ఆదేశాల మేరకు సోమవారం మండలములోని జవారిపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించినారు.ఇందులో భాగంగా యువత ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లతో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.యువత ఎక్కువ శాతం ఆన్లైన్ బెట్టింగ్ తో తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అప్పులు చేసి బెట్టింగ్ యాప్ లో పెట్టి ఉన్న డబ్బులన్నీ పోగొట్టుకొని చివరకు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చాలా వింటున్నామన్నారు.తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను ఇలాంటి ఆన్లైన్ బెట్టింగ్ ఆడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.యువత మంచి మార్గాన్ని ఎంచుకొని బంగారు భవిష్యత్తు ఉండే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ అశోక్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్ : 18 తులాల బంగారం లక్ష నగదు కారు స్వాధీనం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుడిని కమిషనరేట్ కేంద్రంలో మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన టేకు చిరంజీవి (22) హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇతను పగలంతా తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిపూట చోరీలకు పాల్పడేవాడు. నిందితుడు చిరంజీవి మే 7న నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పచ్చల నడికుడ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసి సుమారు 66 గ్రాముల బంగారం దొంగిలించాడు. ఈ బంగారాన్ని తన తండ్రి గంగ సాయిలు సహాయంతో నందిపేటలోని బంగారు నరసయ్య అనే వ్యక్తికి విక్రయించాడు. జూన్ 10న గన్నేరువరం మండలంలో ఒక ఇంట్లో పావు తులం బంగారు గొలుసు, 4 తులాల వెండి గొలుసులు, రూ. 5,000/ నగదు చోరీ చేశాడు. జూన్ 30న రామడుగు మండలం,



శానగర్ గ్రామంలో 5 తులాల బంగారు హారం దొంగిలించాడు. జూలై 16న మానకొండూరు మండలం, గంగిపల్లి గ్రామంలో ఒక తులం బంగారు చైన్, 6 తులాల వెండి, 30,000/ నగదు ఎత్తుకుపోయాడు. జూలై 22న తిమ్మాపూర్ మండలం, పోరండ్ల గ్రామంలో ఏకంగా మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి సుమారు 2.75 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 1,65,000/ నగదుదొంగిలించాడు. జూలై 23న చిగురుమామిడి మండలం, బొమ్మనపల్లి గ్రామంలో ఒక బంగారు షాపుతో సహా మూడు చోట్ల దొంగతనం చేసి సుమారు 5.5 తులాల బంగారం, 90 తులాల వెండి చోరీ చేశాడు. జూలై 24న గన్నేరువరం మండలం, చీమలకుంటపల్లి గ్రామంలో 3 తులాల బంగారం, 25 తులాల వెండి చోరీ చేశాడు. వరుస చోరీలు జరుగుతుండడంతో అప్రమత్తమైన పోలీసులు సిసిఎస్ పోలీసుల సహాయంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుని ఆచూకీ కనుక్కొని అదుపులోకి తీసుకొని చోరీ సొమ్ము 18 తులాల బంగారు ఆభరణాలు లక్ష నగదు చోరీలకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. పై కేసులలో నిందితున్ని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. నిందితునితో పాటు చోరీ సొమ్ము కొనుగోలు చేసిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు సిపి తెలిపారు. కమీషనరేట్ పరిధిలో దొంగతనాల నివారణకు పోలీసులు నిఘా పెంచుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన ఏసిపి వెంకటస్వామి, సి.సి.ఎస్ ఏసిపిజాన్ నర్సింహులు, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్ క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ నరేష్, జైపాల్ , సీసీఎస్ కానిస్టేబుళ్ల రాజశేఖర్ , వేణుగోపాల్, అనిల్, అవినాష్ లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ అధికారి డాక్టర్ రవీందర్ నాయక్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



ప్రభుత్వ వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ అధికారి డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. సోమవారం మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అధికారి రవీంద్ర నాయక్ సందర్శించారు. సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను, గదులను పరిశీలించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సుఖప్రసవాలు అయ్యే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు గ్రామాలలో ఫ్రైడే డ్రై డే అదేవిధంగా చూడాలన్నారు. మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్రంలోని మోడల్ ఆరోగ్యకేంద్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్ జవేరియా, ఎన్ హెచ్ ఎం డి పి ఓ స్వామి, మెడికల్ ఆఫీసర్ సల్మాన్, సిహెచ్ఓ రాజు నాయక్, సూపర్వైజర్ జుబేర్, స్నేహలత, సరోజ, మునీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చలో ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ నాయకులు

**ఓదెల, ప్రభాతవార్త:**




ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడికి తలపెట్టిన ధర్నా కార్యక్రమనికి కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ ఉద్యమకారుడు, పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారులు తరలివెళ్లారు. రైలు లో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజనన్ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగం కోమరయ్య, కందుల సదాశివ, ఢిల్లీ శంకర్, తదూరి శ్రీమాన్ , అల్లం సతీష్ , వీరుల చందు , సదయ్య , సమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎఓ సురేష్ మాట్లాడుతూ డిప్లమా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తరపున స్వాగతం పలుకుతూవిద్యార్థులకు తమ యొక్క కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కొరకు తమ కళాశాల ఉపాధ్యాయులు అంకితభావంతో దృఢమైన లక్ష్యం ముందుకు సాగుతానని, ప్రతి విద్యార్థి కష్టపడే స్వభావం ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ మూడు సంవత్సరాలు చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా తమ కళాశాల ఉపాధ్యాయులు కృషి చేస్తారని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, ఎఓ సురేష్, విభాగాధిపతి డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్, విజయ, రాజు, చంద్రశేఖర్, శ్రావణి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పని చేసే కార్యకర్తలకు బిజెపిలోనే నిజమైన గుర్తింపు

నల్లా చేరిక బిజెపికి అదనపు బలం చేకూరుస్తుంది

రాష్ట్ర అధ్యక్షుడి సభను విజయవంతం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పని చేసే కార్యకర్తలకు బిజెపిలోనే నిజమైన గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకునే పార్టీ కేవలం బిజెపియేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లా మనోహర్ రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎంబి గార్డెన్‌లో జరిగే చేరికల కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడితోపాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొంటారని వివరించారు. దాదాపు రెండు వేల మందితో ర్యాలీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నల్లా మనోహర్ రెడ్డి చేరిక బిజెపికి అదనపు బలం అవుతుందని, అస్కలైన కార్యకర్తలకు గుర్తింపు బిజెపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. జిల్లాలో ఊహించని విధంగా బిజెపి ఎదుగుతోందని, ఇదే పరిస్థితి కొనసాగితే మునిసిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లను అత్యధిక స్థానాల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, జంగ చక్రధరరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్శ సమ్మయ్య, అక్కెపల్లి క్రాంతి, మోటం నర్సింగం, మంథెన క్రిష్ణ, కొమల్ల మహేష్, అమరగాని ప్రదీప్, తూడి రవీందర్, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్, శివంగారి సతీష్, మేరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కోసం కోనరావుపేట గ్రామానికి చెందిన మల్లారపు అంజమ్మ రాజనర్సయ్య (టిఎస్ జెన్కో రిటైర్డ్ ఉద్యోగి)వారి కుమారులు, కోడళ్ళు, మనువలు, మనువరాళ్ళు, ఉద్యోగ రిటైర్మెంట్ సందర్భంగా దేవస్థానానికి 25,116/ రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కావున వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, ప్రసాదించాలని స్వామిని వేడుకున్నారు.

# ఢిల్లీ ధర్నాకు తరలిన బీసీ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థలతోపాటు విద్య ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో భాగంగా సోమవారం మానకొండూర్ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ లో ప్రత్యేక రైలులో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల బీసీ నాయకులతో కలిసి వెళ్ళారు. ఢిల్లీ వెళ్లిన వారిలో మానకొండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు కానిగంటి మల్లికార్జున్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తమ్మనవేని రాములు యాదవ్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, గన్నేరువరం మండల గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి, వాసాల తిరుపతి ఉన్నారు.

# ఏపీఎం గా నూతన బాధ్యతలు చేపట్టిన సంపత్

**ఓదెల ,ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున మండల సమాఖ్య కు నూతన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా సంపత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఇంతకు ముందు పెద్దపల్లి మండలం ఏపిఎం గా పని చేసి బదిలీ పై ఓదెల మండలం కు వచ్చిన సంపత్ ను ఐజేపి సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో సీసీలు మారెల్లి శ్రీనివాస్, మల్లయ్య, విజయ, కంప్యూటర్ ఆపరేటర్ పవన్ కుమార్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వైద్యాధికారి, ఇంటర్మీడియట్ అధికారి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నులిపురుగుల ప్రభావం, వ్యాధి లక్షణాలు, నివారణ తదితర వివరాలను తెలిపే పిపిటిని పాఠశాలల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులను కూర్చోబెట్టేందుకు బెంచీలు లేదా మ్యాట్లను ఉపయోగించాలన్నారు. ఏ పాఠశాలలోనూ బెంచీలు, ఫర్నిచర్ ను వృధాగా ఉంచరాదని ఆదేశించారు. పాఠశాలల్లో ఫర్నిచర్ అధికంగా ఉంటే విద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని, వారు మరో పాఠశాలకు కేటాయిస్తారని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడీలను పర్యవేక్షించాలని, పర్యవేక్షణ లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన టార్గెట్ ని పూర్తి చేయాలని అన్నారు.



**ప్రజావాణికి 290 దరఖాస్తులు :**

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి 290 దరఖాస్తులు వచ్చాయి. అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వాటి పరిష్కారం కోసం జిల్లా అధికారులకు బదిలీ చేశారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**విద్యార్థుల ఆర్ట్ క్రాఫ్ట్ మేళా సందర్శన:**

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన క్రాఫ్ట్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కలెక్టర్ కు కట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రైఫిల్ షూటింగ్ లో భగవతి విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఆదివారం జరిగిన జిల్లా స్థాయి ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలలో కరీంనగర్ భగవతి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న బి. రణ్ వీర్ అద్భుత ప్రతిభ కనబరచి మొదటి బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలల ఛైర్మన్ బి. రమణ రావు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రణ్ వీర్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి మొదటి బహుమతి రు 10,000 నగదు బహుమతిని గెలుచుకున్నాడని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాడని అన్నారు. పట్టుదల ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చని , నేడు విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా ఆటల పోటీలలో కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా బంగారు పతకంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత అధినేత జన్మదిన వేడుకలు

◈అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ చేసి ఔన్నత్యం చాటుకున్న పారమిత స్కూల్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



నగరంలోని పారమిత విద్యాసంస్థలలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి అనాథ వృద్ధ ఆశ్రమం" ఆశ్రమానికి పారమిత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిలాంత్రఫి ట్రస్ట్ ద్వారా అనాథలకు నిత్యావసర సరుకులు అందించారు. ఆశ్రమ నిర్వాహకుడైన సీపెల్లి వీరమాదవ్ స్వచ్ఛంద సంస్థకు అందించారు. అలాగే పాఠశాల యాజమాన్యం 51 వేల రూపాయలు నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత మాట్లాడుతూ పిల్లలో దానగుణం పెంపొందించి వారిలో ఔదార్య బుద్దిని అలవరచాలనే సత్సంకల్పంతో ఫిలాంత్రఫి ట్రస్టు ఏర్పాటు చేశామన్నారు. ఈ ట్రస్టు వలన బాల్య దశ నుండే ఆపదల్లో ఉన్నవారిని ఎలా ఆదుకోవాలి, దానధర్మాల ఆవశ్యకత గురించి స్వయంగా నేర్చుకుని సమాజానికి ఆదర్శప్రాయులు గా నిలుస్తున్నారు అని సంతోషాన్ని వ్యక్తం చేసారు. భవిష్యత్తులో పారమిత నుండి అనేక సామజిక కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ సందర్భంగా పారమిత 30 వసంతాలు పూర్తిచేసుకున్న శుభవేళ విద్యార్థులు30అంకెల ఆకృతిలో చేసిన ఏర్పాటు,సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్లు ప్రసూన,ప్రసాదరావు,రశ్మిత,రాకేశ్,ప్రొఫీ, అనుకర్‌రావు, వినోదరావు,టి.యస్వీ.రమణ,వి.యు.ఎం.ప్రసాద్,హనుమంతరావు,ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ , ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, శర్మిష్ఠ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన లేక్ పోలీస్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని కిసాన్‌నగర్ కు చెందిన బోజనపల్లి స్వరూప(30) కుటుంబ సమస్యల కారణంగా లోయర్ మానేరుడ్యామ్ లో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా హోంగార్డు ఆమెను రక్షించారు. లేక్ ఔట్‌పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ డి సారయ్య , హోంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఆత్మహత్యాయత్నం చేయబోతున్న ఆమెను గుర్తించి, వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి సముదాయించి, ఆ ప్రయత్నం నుంచి విరమింపజేశారు. అనంతరం ఆమెను సురక్షితంగా లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తరలించి, లేక్ ఎస్సై రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించి, ఆమెను కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న మహిళను కాపాడిన పోలీస్ సిబ్బందిని సిపి గౌష్ ఆలం అభినందించారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన సి పి గౌస్ అలాం

శంకరపట్నం, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంకరపట్నం మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పోలీస్ స్టేషన్ సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం అద్దె భవనంలో మార్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్ ఆవరణలో కమిషనర్ మొక్కలు నాటారు. అనంతరం విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు ప్రస్తుతం పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థలో ఉండటంతో అద్దె భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ మార్పుతో ప్రజలకు మరింత సురక్షితమైన వాతావరణంలో పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్తులో శాశ్వత భవన నిర్మాణానికి ప్రణాళికలు చేపడుతున్నామని సిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, హుజురాబాద్ పట్టణ సిఐ కరుణాకర్, కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

మానకొండూర్, ప్రభాతవార్త:




మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అనురాధ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజిత్ రావు ఎమ్మెల్యే దంపతులను సోమవారం కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్లోని ఎమ్మెల్యే నివాసంలో అంజిత్ రావు ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులను కలిసి శాలువ కప్పి పూల బొకేను అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగరాలి

42 శాతం బీసీ రిజర్వేషన్ అని నాటకం ఆడుతున్న కాంగ్రెస్

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

చిగురుమామిడి,ప్రభాతవార్త:




హుస్నాబాద్ నియోజకవర్గం లో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి గ్రామగ్రామాన బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం రోజున చిగురుమామిడి మండలం లోని చిన్నముల్కనూర్ లో హుస్నాబాద్ నియోజకవర్గం స్థాయి "స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల" అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో నే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాలలో జరిగే అభివృద్ధికి నిధులు కేంద్రంనుండే వస్తున్నాయని, సంక్షేమం కు పెద్దపీట వేస్తూ మోడీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో పేదలకు ఉపాధి కల్పిస్తున్నారని,పేదలు ఆకలితో అలమటించకుండా కరోనా సమయం నుండి ఉచితంగా బియ్యం ఇవ్వడం పేదరికం తగ్గుముఖం పట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు 42 శాతం బీసీ రిజర్వేషన్ లో ముస్లిం లను కలిపి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలు కాంగ్రెస్ ను నమ్మవద్దని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, పదవ తరగతి పిల్లలకు ఉచిత సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని , రోడ్లు, మంచి నీటి బోర్లు ,జిమ్ములు ,వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చుతున్నారని అన్నారు కమ్యూనిటీ హాల్ లు,దేవాలయాల అభివృద్ధి కోసం కూడా కృషి చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోదీ , బండిసంజయ్ చేస్తున్న కృషి బిజెపి పార్టీ విధానాలను ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో దురిశెట్టి సంపత్, బొమ్మగాని సతీష్, మాచర్ల కుమార్, ఖమ్మం వెంకటేశం, వెల్దండి రాజేంద్రప్రసాద్ , కుడుతాడి చిరంజీవి ,వీరాచారి, పోలోజు సంతోష్, భూక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్‌రెడ్డి, జాలిగాం రమేష్, దెంచనాల శ్రీనివాస్, శ్రీ రామోజు శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

## జననేత రమేష్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంక్ వైస్‌చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో టిఆర్ఎస్వి, బిఆర్ఎస్ యూత్ ఘనంగా నిర్వహించారు. సోమవారం జమ్మికుంట మండల కేంత్రంలోని శ్రీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాందీచౌక్‌లో కేకును కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు జవ్వాజి కుమారస్వామి, కొమ్మునరేష్‌లు మాట్లాడుతూ జమ్మికుంట మండలం విలాసాగర్ నరగామంలో ఒక సాదారణ రైతు కుటుంబంలో పుట్టి 30సంవత్సరాల నుండి పలు రాజకీయ పార్టీలలో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి, వారి మనసును గెలుచుకున్న గొప్ప నాయకుడని వారు కొనియాడారు. కార్మిక, కర్షక పక్షపాతిగా నిలిచి, ప్రజల మన్నలను పొందారన్నారు. జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షునిగా, హుజురబాద్ ఆర్టీసీ కమిటీ చైర్మన్‌గా, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా, ప్రస్తుతం కేడిసిసి వైస్ చైర్మన్, హమాలీ సంఘం అధ్యక్షునిగా ఉంటూ కార్మికులకు ఎన్నో సేవలు అందించారన్నారు. ప్రజల కష్టసుఖాలలో అండగా నిలిచి, పైసా ఆవినీతి లేకుండా వ్యాపారస్తుల మెప్పు పొందిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు. రాజకీయ వర్గాల్లో చక్కటి పరిచయాలు పలుకుబడి ఉండడం గొప్పగా భావిస్తున్నామని, తన పలుకుబడి, పదవితో ప్రజలకు మరింత సేవ చేయాలని, ప్రజల మనిషిగా ఆవినీతి మచ్చ అంటని నాయకుడిగా జిల్లాల పేరు తెచ్చుకోవడం చాలా సంతోషకరమని, యువతకు స్పూర్తిగా నిలిచే గొప్ప నాయకుడు పింగిలి రమేష్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి అఖిల్, రామడుగు రవీందర్‌రావు, కొండ అర్జున్, పాసాల సంపత్, జానీ, ఎరబాటి రమేష్, రాకేష్, ప్రశాంత్, రాజు,పృద్వి, శశి, రామకృష్ణలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని, మున్నూరు కాపులు విద్య, ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లా డుతూ.... ఇటీవల మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఏబూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా, సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఏబూసి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం మిగతా కులాలతో పోలిస్తే అత్యధికంగా ఉందన్నారు. అయినా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా చిన్న చూపు చూడడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా అన్ని పార్టీలు మున్నూరు కాపు కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు ఏబూసి రమేష్, పొనగంటి కుమారస్వామి, ఏబూసి రాజు, పొనగంటి శ్రీధర్, ఏబూసి శ్రీనివాస్, హనుమాండ్ల రమేష్, ఏబూసి శ్రీనివాస్ పల్లె, ఏబూసి విశ్వంధర్, సకినేపల్లి తిరుపతి ఏపాల్గొన్నారు.

## 96 ట్రిప్పుల ఇసుక సీజ్...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామ శివారులో గల సర్వే నంబర్ 222 లో గల భూమి లో అక్రమంగా నిలువ ఉన్న సుమారు 96 ట్రాక్టర్ ట్రిప్పులను మండల రెవెన్యూ అధికారులతో కలిసి సీజ్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

**-- ఇసుక ట్రాక్టర్ పట్టివేత... కేసు నమోదు...**

వీణవంక మండలం చల్లూరు మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అదే గ్రామానికి చెందిన శివరాత్రి టిఎస్ 22 టి 0232 నెంబర్ గల ట్రాక్టర్ లో తరలిస్తుండగా, పట్టుకొనే ప్రయత్నంలో విధులకు ఆటంకం కలిగించినందున ట్రాక్టర్ యజమానితో పాటు డ్రైవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి - ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులకు సోమవారం స్పోర్ట్స్ యూనిఫామ్స్ ను హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ పంపిణీ చేశారు. హైదరాబాద్ కు చెందిన శ్రీకర ఫౌండేషన్ బాధ్యులు విదుష సహాయంతో 14 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించారని ఉపాధ్యాయులు జొన్నల విక్రం బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు సరోజ, ప్రదీప్ రెడ్డి, రాజేందర్, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవు

**-- ఎంపిడివో గుండె బాబు**



**కమలాపూర్, ప్రభాత వార్త:** అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అక్రమదారులను ఎంపిడివో గుండె బాబు హెచ్చరించారు. సోమవారం కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు స్థానిక సిఐ హరికృష్ణ, తహశీల్ధార్ సురేష్ తో కలిసి నేరెళ్ల గ్రామంలో ట్రాక్టర్ యజమానులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఇసుక రవాణా సంబంధించి ప్రభుత్వ నిబంధనలను సరైన పద్ధతిలో పాటించాలని ట్రాక్టర్ యజమానులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా చేయాలని, కేవలం రవాణా ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలని ఎంపిడివో తెలిపారు. అదే విధంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులకు టోకెన్లు జారీ చేయడం జరిగిందని, ఈ టోకెన్లు ఉన్న ట్రాక్టర్లు మాత్రమే ఇసుక రవాణా చేయాలని సూచించారు. పోలీసుల తనిఖీల సమయంలో ఈ టోకెన్లను తప్పనిసరిగా చూపించాలని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్ యజమానులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అన్నప్రాసన కార్యక్రమం



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన శిశువులకు అనుబంధ పోషకాహారం అందించడం మొదలుపెట్టాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలు, గర్భిణీలకు అవగాహన కల్పించబడింది. తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమూల్యమైనవని, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని సూపర్‌వైజర్ రేణుక తెలిపారు. తల్లిపాలు శిశువు మేధాశక్తిని మెరుగుపరచడంలో కీలకపాత్ర వహిస్తాయని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. అదే విధంగా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో, భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి జబ్బులను నివారించడంలో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా కొంతమంది పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. వారికి అనుబంధ పోషకాహారం అందించారు. అంగన్‌వాడీ టీచర్స్ ఎస్. పద్మ, పద్మకుమారి, తిరుమల, పూర్ణిమ, పిఎస్‌హెచ్ ఎం. మల్లిక్, టీచర్స్ సువర్ణ, సంధ్య, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## గద్దర్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతి సభను విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ హాల్ లో జరగనున్న ఈ సభకు పెద్ద సంఖ్యలో అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. పీడిత, తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్‌కు ఘన నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతి సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ చింతకింది కాసిం పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులచే గద్దర్‌కు ఆట, పాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని, అనంతరం అక్కడి నుండి సిటి సెంట్రల్ హాల్ వరకు ర్యాలీగా వెళ్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, డప్పు వాయిద్యకారుడు ఎర్ర సురేష్, ప్రముఖ గాయకుడు రావుల సాయి పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాలను ఎదుర్కొంటున్నారని, ప్రసవం అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం 33 వ వార్డు లో గల అంగన్వాడి సెంటర్లో ఆడపడుచులకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం సాయిస్వరి సూపర్వైజర్ ఏ భారతి అంగన్వాడి టీచర్ జయ నీలిమ 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిటిమెళ్ళి రంజిత్ గుప్తా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ II విజయవంతం

**కమీషనరేట్ పరిధిలో 193 మందికి విముక్తి..18 కేసులు నమోదు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్11 విజయవంతం అయ్యిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు, రోడ్డుపై బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేక చిల్డ్రన్ హోంకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్11 కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసిందని తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీంలు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జ్యూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్11 కార్యక్రమాన్ని కమిషనరేట్ వ్యాప్తం గా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఇందులో కమిషనరేట్ పరిధిలో 193 మంది బాలబాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు52, బాలికలు19 మొత్తం మంది71ని గుర్తించామని పేర్కొన్నారు. 06 కేసులు నమోదు చేసి 08 బాల కార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు 84, బాలికలు38, మొత్తం 122 మందిని గుర్తించామని తెలిపారు. 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి లేక డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సిపి అభినందించారు.



# రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించిన సింబా

**అభినందించిన రామగుండం సిపి అంబర్ కిషోర్**

**రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్‌గా సింబా ఎంపిక**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో కాళేశ్వరం జోన్ నుంచి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొని గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్‌గా సింబా ఎంపిక కావడం జరిగింది. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్‌లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హ్యాండ్లర్‌ను సోమవారం అభినందించారు. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్‌లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని, తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్‌కి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం తదితరులున్నారు.

# సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్‌లో రామగుండం విద్యార్థుల ప్రతిభ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని ఎంబిఎస్ గార్డెన్‌లో సౌత్ ఇండియా డబ్ల్యూఎఫ్ఎస్‌కెఓ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 ఈ టోర్నమెంట్‌లో రామగుండం విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఈ టోర్నమెంట్‌లో 1123 విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా, రామగుండం జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు కుమితి విభాగంలో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో ఎం.ముక్తిశ్రీ బంగారు పతకం, హేమలత మహజి వెండి పతకం సాధించారు. కలర్ బెల్ట్స్ కుమితి విభాగంలో కార్తికేయన్ బంగారు పతకం, సాయి కీర్తన వెండి పతకం, సిరాజ్ వెండి పతకం, కీర్తి మహాజీ బంగారు పతకం, తనుశ్రీ బంగారు పతకం, శ్రీ వర్షిని బంగారు పతకం, మోహిత్ వెండి పతకం, మిథాలీ వెండి పతకం, కార్తీక కాంస్య పతకం, హర్షవర్ధన్ కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్‌ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, సెక్రెటరీ ఎం.రమేష్, ట్రెజరర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్స్ ఎస్.శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పందన క్లబ్ విరవిహార్ సెక్రటరీ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు అభినందించారు.

# కాంగ్రెస్ శ్రీపాద ఎల్లంపల్లి కడితేనే కెసిఆర్ కాళేశ్వరం కట్టి నీళ్లు ఫామ్ హౌస్‌కు తీసుకెళ్లాడు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కడితేనే కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానస పుత్రిక ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టగలిగి ఈ ప్రాంతం నుంచి నీళ్లు తన ఫామ్ హౌస్‌కి తీసుకెళ్లగలిగాడని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు. అంతర్గాం మండలంలో రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్, కెటిఆర్, హరీష్ రావు వాళ్ళ నియోజకవర్గం వివరించిన దౌర్భాగ్య పరిస్థితి మీది అని, గతంలోనే ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేసి గెలిచి, అనతి కాలంలోనే మురుమూరు ఎత్తిపోతల పథకాన్ని



విజయవంతంగా ప్రారంభించుకొని, ప్రతి రైతుకు, ప్రతి గుంటకు, ప్రతి సెంట్‌కు సాగునీరు అందించేటువంటి అపర భగీరథుడు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని, ఆ దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ రైతన్నకు అండ కాంగ్రెస్ పార్టీ జెండా ఉందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నదాతలకు అండగా నిలుస్తుందని, సభ విజయవంతం అయ్యిందటేనే ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారో అర్థమైందని, అది చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ ప్రజల్లోకి వచ్చే దమ్ము లేక రైతన్నలు ఇక్కడ ఉంటే దొంగ చాటుగా పిచ్చి పిచ్చి కార్యక్రమాలు చేస్తూ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, దమ్ముంటే అంతర్గాంకు వచ్చి చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు నేరెళ్ల కనకయ్య, గుంట లక్ష్మణ్, గంగాధరి శ్రీనివాస్ గౌడ్, సంకటి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇండిబెల్లీ రవి, ఒల్లపు స్వామి, బాణాల రాములు, అప్పల రాజేందర్, జూరాల లింగయ్య, జలీల్, సంది అక్షయ్ తదితరులు పాల్గొన్నారు .

# పెద్దపల్లి వార్త

## స్నేహితుల దినోత్సవాన్ని సేవా దినోత్సవంగా జరిపిన పూర్వ విద్యార్థులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



స్నేహితుల దినోత్సవాన్ని సేవా దినోత్సవంగా జరిపారు రామగుండం జడ్పిహెచ్ఎస్ 1986 1987 బ్యాక్‌కు చెందిన పూర్వ విద్యార్థులు. ఇటీవల గుండె పోటుతో మృతిచెందిన తమ క్లాస్‌మెట్ సయ్యద్ మహ్మద్ కుటుంబాన్ని పరామర్శించి, వారి సంక్షేమం కోసం కొంత ఆర్థిక సహాయం 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పూర్వ విద్యార్థులు సయ్యద్ మహ్మద్ నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహ్మద్‌తో గడిపిన బాల్యపు మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, భావోద్వేగంలో మునిగిపోయారు. వారు స్నేహితుల దినోత్సవాన్ని వినోదానికి కాకుండా, తమ మిత్రుని కుటుంబానికి మద్దతుగా మారుస్తూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. మహ్మద్ మాతో లేకపోయినా, ఆయన జ్ఞాపకాలూ, మనసులో ఎప్పటికీ ఉండిపోతాయన్నారు. వారి కుటుంబం ఒంటరిది అనే భావనతో ఉండకూడదనే ఉద్దేశంతో తాము అండగా నిలిచామని తెలిపారు. తామంతా కలిసి ఇక్కడికి రావడం వల్ల ఈ బాధను వారి కుటుంబ సభ్యుల నుండి కొంచైనా తగ్గించగలమని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల పోచం, అలీ బాబు, హాఫీజొద్దీన్, కందుల సత్యనారాయణ, ఆర్.రవీందర్ రావు, ఎడ్ల శేషు, ఎండి.మొయినొద్దీన్, ఉప్పుల్ రావు, హేమంత్ కృష్ణ, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను జయప్రదం చేయండి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు పెద్దపల్లి పర్యటనను జయప్రదం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి, ప్రతి బూత్ నుంచి, ప్రతి వార్డు నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, శంకర్, వొళ్లే తిరుపతి, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, మధు, వంశీ, షిండే, శివ సాయి తదితరులున్నారు

# సైనిక్ విద్యార్థులు ఎన్డీఏ, జె ఈ ఈ పరీక్షలలో రాణించాలి

సైనిక్ పాఠశాల ఆదర్శంగా నిలవాలి

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని



**చొప్పదండి ప్రభాతవార్త,** సైనిక్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్డీఏ జేఈఈ తదితర పరీక్షలలో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని గురుకుల ప్రిన్సిపల్ సెక్రెటరీ అలుగు వర్షిని సూచించారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక పాఠశాలను ఆదివారం రాత్రి సందర్శించి అక్కడే బస చేసి సోమవారం ఉదయం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు సైనిక్ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు సదుపాయాలను కల్పించామని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా తమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాల లో చదువుకున్న విద్యార్థులు నిజజీవితంలో స్థిరపడేందుకు బాటిల్ వేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు ఎన్ డి ఏ శిక్షణలో భాగంగా వ్యాయామం యోగ డ్రిల్లు రన్నింగ్ పలు రకాల క్రీడలను నిశితంగా పరిశీలించింది కోచులకు ఆర్మీ సిబ్బందికి పలు సూచనలు చేసి పలు విషయాలను వారి నుండి స్వయంగా అడిగి తెలుసుకుంది విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు ప్రతి విద్యార్థి అంకుటిత దీక్షతో విద్యను అభ్యసించి శారీరక ప్రతిభ పాట పరీక్షలలో ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు గురుకుల సైనిక్ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రత్యేక అధికారి ఎం భీమయ్య సైనిక్ పాఠశాల ప్రిన్సిపల్ జి కాళహస్తి వైస్ ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ సిహెచ్ ప్రమోద్ సూపరిండెంట్ జే రమేష్ ఆర్మీ సిబ్బంది కోర్సులు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు.

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

సంపూర్ణత అభియాన్ రాష్ట్ర అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు టి.జి.ఓ.లు ములుగు జిల్లా ఘన సన్మానం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయంతో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు. అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓఎస్ జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ,** ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు.ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము,కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు,వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

......విగ్రహ ఆవిష్కరణలో మేధావులు..

**ప్రభాత వార్త ఎల్కతుర్తి** మండలంలోని దామెర గ్రామంలో సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వక్తలు మేధావులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యల. ప్రకాష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని డాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు . ప్రతి గ్రామంలో ప్రతి మండల ఆఫీసు ముందు అంబేద్కర్ ప్రతిమను ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామని మహనీయుని అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన రాసిన రాజ్యాంగం ఇప్పటివరకు చెక్కుచెదరలేదని ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గొప్పదని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు విగ్రహ కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు ఉపా ధ్యక్షుల ఆధ్వర్యములో విగ్రహాన్ని ఆవిష్కరించారు.



# చొప్పదండి వార్త



# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్యాల, ప్రభాతవార్త

మండల ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, ముఖ్యంగా శుభకార్యాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వస్తువులను, వాహనాలకు తాళం వేసుకుని జాగ్రత్తగా భద్రపరుచు కోవాలని, విలువైన ఆభరణాలను బ్యాంకు లాకర్ లోనే పెట్టుకోవాలని మండల ప్రజలకు సూచించారు, అంతేకాకుండా, గ్రామాల్లో వివిధ ఆలయాల వద్ద గల హుండీలలో నగదు ఎక్కువ కాలం నిలువ ఉంచవద్దని , హుండీల డబ్బులను తొలగించి అట్టి డబ్బులను భద్ర పరచాలనిఆలయ నిర్వహణకులకు సూచించారు, పలు మండలాలలో గత కొన్ని రోజులుగా వాహనాల దొంగతనాలు హుండి డబ్బు దొంగతనాలు జరుగుతున్నందున ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,, అంతేకాకుండా దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు, అనుమనిత వ్యక్తులు కదలికలపై డయల్ 100 కు కాల్ చేయాలని, పోలీస్ పెట్రోలింగ్ కూడా ముమ్మరం చేసినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీ కరణ పరికరాలు

మల్యాల, ప్రభాతవార్త

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందజేయనున్నట్లు మల్యాల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, మండలానికి వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్ 154, కాప్సాక్ హ్యాండ్ స్ప్రేయర్లు 25, సీడ్ కంఫర్టిలైజర్ డ్రిల్ 2, బ్రష్ కట్టర్ 2, స్ట్రా బాయిలర్ 2, పవర్ వీ 1, డిస్కో హాలో ఎంబి క ప్లావ్ 11 పరికరాలు మంజూరైనట్లు, సన్న చిన్న కారు ఎస్సీ ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం, మిగతా రైతులకు 40 శాతం రాయితీపై పొందవచ్చునన్నారు, ఆసక్తిగల రైతులు దరఖాస్తు ఫారం పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్బుక్, ట్రాక్టర్లతో నడిపే యంత్రాలకు సంబంధిత ట్రాక్టర్ ఆర్ సి బుక్ జిరాక్స్‌తో పాటు సబ్సిడీ పోను మిగిలిన సొమ్ము డిడి లను ఈ నెల 12 లోపు మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేసి పరికరాలను పొందవచ్చునని వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు,

# పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం తక్కల్లపల్లి, కొండగట్టు లోని అంగన్వాడి కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించాలని, తల్లులు పోషక విలువలు కలిగిన ఆహారం కూరగాయలు పండ్లు ఎక్కువ తీసుకోవాలని , పుట్టిన బిడ్డ ఆరు నెలల తర్వాత నిర్వహించే అన్నప్రాసన తో పాటు తల్లిపాల ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు, అంతేకాకుండా, కేంద్రంలో పోషక విలువలు కలిగిన ఆహారాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు, కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పవిత్ర, తక్కలపల్లి అంగన్వాడి సెంటర్ 1 టీచర్ కటకం రజిత, ఆశ కార్యకర్త పుష్పలత, కొండగట్టు అంగన్వాడి కేంద్రం టీచర్ మమత పాల్గొన్నారు,

వేములవాడ వార్త

# యువత స్వయం ఉపాధి వైపు ప్రయాణించడం అభినందనీయం

**- హైదరాబాద్ వరహాలు అడ్వాన్స్ స్టూడియో ఏర్పాటు**

**-ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

ఒకటవ తరగతి నుండి బీటెక్ వరకు కలిసి చదువుకున్న నలుగురు యువకులు స్వయం ఉపాధి వెతుక్కుంటూ తమ భవిష్యత్తు కోసం సోమవారం అడుగులు వేశారు. బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం కొంతకాలం ఎదురు చూశారు. ఉద్యోగాలు అందకపోవడంతో స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో మ్యాడ్ ఫోటోగ్రఫీ ఇట్స్ ఎ న్యూ బిగినింగ్ స్టూడియో ను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శేషాద్రిని రెడ్డి స్టూడియో ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉండే అడ్వాన్స్ ఫోటోగ్రఫీ పరికరాలతో వేములవాడలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న పాడ్కాస్ట్, ఇంటర్వ్యూస్, కూడా ఈ స్టూడియో లో నిర్వహించేందుకు



వీలు కల్పించడం వల్ల సృజనాత్మకత ఉన్న యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలకు ఎక్కడికో వెళ్లకుండా వేములవాడ పట్టణంలోనే అన్ని హంగులతో స్టూడియో అందుబాటులోకి తీసుకు వచ్చారని నిర్వాహకులను ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్లాస్ మేట్స్ అయిన ఇఖ్బార్ పాషా, అరవింద్, నితిన్, సునీల్ తోపాటు తాహేర్ పాషా, నగుబోతు రవి, కుమ్మరి శంకర్, నారాయణ రెడ్డి, ఆనంద రెడ్డి, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా తదితరులు ఉన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌ను అమలు చేస్తూ గ్రామాల్లో మరింత నిఘా పెంచాలి

**- వేములవాడ ఎంఎస్పీ శేషాద్రిని**

**- వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్లలో తనిఖీలు**

వేములవాడ, ప్రభాతవార్త.



శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్‌ను అమలు చేస్తూ నిఘా పెంచాలని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్లను ఎఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పని తీరు, వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్, జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులు పరిశీలించి, పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు. అధికారులు, సిబ్బంది తరుచూ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలుకొనసాగించాలని, గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం, ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, ప్రతి రోజూ వాహనాల తనికీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు రాజాకుమార్, అంజయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

వేములవాడ, ప్రభాతవార్త.




ఈ నెల 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బిసి గర్జన కార్యక్రమానికి వేములవాడ పట్టణం, అర్బన్ నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, అర్బన్ రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, జిల్లా కార్యదర్శి కూరగాయల కొమురయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు బిసి హక్కుల సాధనలో భాగంగా వెళ్తున్నామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని ఆందోళనకు లోను చేయాలనే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారని వారు తెలిపారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త

విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేసి సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించాలని పిడిఎస్యు ఉపాధ్యక్షులు కొమ్ముకా రవి అన్నారు. సోమవారం స్థానిక నర్సంపేట ఎస్సార్ ఒకేషనల్ కాలేజీలో ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంఘిక, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వసతిగృహాల డైట్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వస్తు గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.

# మహిళల అభ్యున్నతికి కట్టుబడున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- స్వయం ఉపాధి కోసం మహిళల కృషి అభినందనీయం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక భగవంతరావు నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజరాజేశ్వరీ బోటిక్ అండ్ బ్యూటీ పార్లర్‌తోపాటు మ్యాచింగ్ సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు స్వయం ఉపాధి కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాల కోసం, మహిళల అభివృద్ధి కోసం, మహిళామణులను లక్షాధికారులుగా చేయడం కోసం సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని అన్నారు. స్వయంకృషితో రాజరాజేశ్వరీ సెంటర్‌ను ప్రారంభించుకున్న మారేపు హేమలత, శీలం స్వప్న, చందనగిరి తేజస్వినిలను ఆది శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజరాజేశ్వరీ సెంటర్ నిర్వాహకులు, వారి బంధువులున్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల పరిధిలోని కొలనూరు గ్రామంలో సోమవారం శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోచమ్మ ఆలయ కమిటీ మెంబర్లు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బండపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి ఆగస్టు 4 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు,బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు,పుట్టిన పిల్లల కు ముర్రుపాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు, అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి ఉపాధ్యాయురాలు రేణుక వివరించారు, అలాగే చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు,, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, ఏఎన్ఎం వజ్ర, ఆరోగ్య లక్ష్మి మ కమిటీ సభ్యులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు భక్తులు పవిత్ర ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దాదాపుగా 25వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# అభివృద్ధి పనులకు సహకారం అందించండి

**మంత్రిని కోరిన మాజీ సర్పంచ్**

**రామగిరి ,ప్రభాతవార్త :**

రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలోని ఎస్సారెస్పీ డి83 బ్రిడ్జి వెడల్పు కోసం సహకారం అందించమని మంత్రి శ్రీధర్ బాబును కోరిన తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గ్రామంలోని ప్రజలకు ఎస్ ఆర్ ఎస్ పి డి 83 కెనాల్ బ్రిడ్జిపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రైతులు, ప్రజలు స్మశాన వాటికకు వెళ్లాలంటే వెడల్పు తక్కువ ఉన్న బ్రిడ్జిపై వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొన్న తరుణంలో ప్రజలు పడుతున్న



బాధలను గ్రహించి బ్రిడ్జి వెడల్పే దీనికి ప్రధాన కారణం అని తెలుసుకున్నారు. కాగా మంత్రి శ్రీధర్ బాబు ను బ్రిడ్జి వెడల్పు కు సహకారం అందించి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అభివృద్ధికే కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన శ్రీధర్ బాబు సహకారంతో ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు తన నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి మంథని నియోజకవర్గాన్ని ఇప్పటికే నలుమూలల అన్ని విధాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఏది ఏమైనప్పటికీ నిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆరాటపడే గొప్ప నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సింగరేణి ప్రభావిత భూముల నుండి అక్రమంగా మట్టి తరలింపు పట్టించుకోని అధికారులు

**మంథని రూరల్,ప్రభాతవార్త :**

మంథని మండలంలోని బిట్టుపల్లి శివారులోని 372 సర్వే నెంబర్ల లోని సింగరేణి ప్రభావిత భూమి నుండి అక్కేపల్లి గ్రామానికి కేటాయించిన భూమి నుంచి అక్రమార్కులు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. రచ్చపేల్లి, అక్కేపల్లి గ్రామాల వారికి సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించిన ఆ ప్రాంతంలోని ఇండ్ల స్థలంలో నుండి కొంత మంది అక్రమంగా మట్టిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారు. న్యూ అక్కేపల్లి, రచ్చపల్లి, శివారులో పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ



వ్యవహారం పై పలువురు సింగరేణి అధికారులతో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏలాంటి స్పందన లేకపోవడంతో అక్రమార్కులు. మట్టిని తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత



అధికారులు స్పందించి అక్రమంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాల నుండి తరలించిన మట్టి తరలింపును ఆపివేసే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే సింగరేణి లాభాలు ప్రకటించాలి

**. సొంత ఇంటి పథకం అమలు చేయాలి**

**. గుర్తింపు సంఘం తీరుతో కార్మికుల్లో అసహనం**

**. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే సింగరేణి లాభాలు ప్రకటించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సిఇయు) రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేయడానికి వెనుకడుగు వేస్తున్నారని, కంపెనీలో రాజకీయ జోక్యం పెరిగి నిధుల వినియోగం ఎక్కువగా పెరిగినందున ఆర్థిక పరిస్థితి కార్మికులకు తెలియజేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉన్నందున వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టిన నిధులతో ఏం చేశారో కార్మికులకు చెప్పాలని, రాజకీయ జోక్యాన్ని సంస్థలో తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలలో గెలిచి సంవత్సరం న్నర గడిచిన గుర్తింపు సంఘం ఏ ఒక్క స్ట్రక్చర్ కమిటీపై స్పష్టమైన ఆదేశాలు ఇప్పించలేక పోయారని, కార్మికులు వెంటిలేషన్ సమస్యతో సరైన రక్షణ పరికరాలు లేకుండా పని చేస్తూ ఒత్తిడికి గురవుతున్న గెలిచిన సంఘం, ఓడిన సంఘాల వలే వినతి పత్రాలు ఇస్తూ



పోతున్నారని, యాజమాన్యం ఉత్పత్తి ధ్యేయంగా కాకుండా రక్షణ ధ్యేయంగా పనిచేయాలని, రక్షణకై మరిన్ని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కొత్త క్వార్టర్లు కట్టడం వలన సంస్థను ఆర్థికంగా నష్టమని, కొత్త క్వార్టర్లు కాకుండా ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే సంస్థకు నిధులు మిగులుతాయన్నారు. అలవెన్సులపై ఐటి మాఫీ ఒప్పందాన్ని కూడా అమలు చేసినట్లు అవుతుందని అన్నారు. గుర్తింపు సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడామని చెబుతున్న సొంతింటి కల, క్యాడర్ స్కీములు, మారుపేర్ల కమిటీలు అసలు ఏర్పడ్డాయా లేదా ఆ కమిటీలలో ఎవరెవరున్నారు...గుర్తింపు సంఘం కార్మికులకు వివరించాలని డిమాండ్ చేశారు. పోరాటాల సంఘం అని గెలిచి పైరవీలకు పరిమితమవుతున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో 9 నెలలుగా ఎలాంటి వేతనం చెల్లించకుండా హైయర్ రిఫరల్ పేరుతో పక్కకు పెట్టి తాజాగా జరిగిన మెడికల్ బోర్డులో వారికి ఫిట్టి ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని, ఇన్ని రోజులు ఆపి ఆర్థిక నష్టాన్ని ఎవరు భరిస్తారని, వెంటనే వారిని మళ్లీ బోర్డుకు పిలిచి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వం, యాజమాన్య ధ్యేయమైనప్పుడు సర్వీస్‌తో సంబంధం లేకుండా మెడికల్‌కు పిలిచి ఉద్యోగాలను ఇవ్వాలన్నారు. గత సంవత్సరం నుండి క్లారికల్ పరీక్ష నిర్వహించకపోవడంతో కార్మికులు అయోమయంలో ఉన్నారని, దీనిపై యాజమాన్యం స్పష్టమైన వైఖరి తెలియజేయాలన్నారు. ౕనెనీ బ్లాక్ డిప్యూటేషన్‌పై పంపిన కార్మికులను వెనక్కి రప్పించి అక్కడ ప్రత్యేకమైన చేసే చేయాలని, యాజమాన్యం నూతనంగా తీసుకువచ్చిన ట్రాన్స్ఫర్ పాలసీని సవరించి ఖాళీలు ముందుగా తెలియజేసి ట్రాన్స్ఫర్లకు అప్లికేషన్ అనుమతించాలన్నారు. కార్మికులు గుర్తింపు సంఘం అలసత్వాన్ని ఆసరాగా తీసుకొని యాజమాన్యం చేస్తున్న విధానాల వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలన్నదని, దీనివల్ల పరుశురాంక సంబంధాలు దెబ్బతినే అవకాశాలు లేకపోలేదని, కొన్ని గనులపై అధికారులను ఇప్పటికీ డిప్యూటేషన్ మీద నడుపుతుండడం వలన వారు సరైన దృష్టి పెట్టలేక ప్రమాదాలు జరగడానికి కారణం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ ట్రెజరర్ వైవి రావు, సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆర్జీ2 అధ్యక్ష కార్యదర్శులు బానోతు వినయ్, కుంట ప్రవీణ్, అర్జీ3 కార్యదర్శి డి.కొమురయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు జీ.బాలాజీ, చంద్రశేఖర్, మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి ఉదయగిరి శ్రీనివాస్, మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణరావు, రత్నం, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి రాజన్న తదితరులున్నారు.

# ఎఐటియుసిలో చేరికలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో పని చేస్తున్న ఉద్యోగులు జె.రవీందర్, ఎస్. తిరుపతిలు ఎఐటియుసిలో చేరారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణిలో కార్మికులహక్కుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న చరిత్ర ఉందని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఎఐటియుసిలో వారు చేరడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలోఆరెల్లి పోషం, మాదన మహేష్, ఎస్.వెంకట్‌రెడ్డి, గండి ప్రసాద్,బోగ సతీష్‌బాబు, గుర్రంప్రభుదాస్,ఎడవెల్లి రాజి రెడ్డి, సిద్దమల్ల రాజు,ఎం.చక్రపాణి,నాయిని శంకర్ కారంపూరి వెంకన్న, రెడ్డి వెంకట స్వామి,చందతిరుపతి

# మంథని వార్త



## సింగరేణిలో వెంటనే లాభాల వాటా ప్రకటించాలని సిఅండ్ఎండికి వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలను ప్రకటించాలని టిఎన్‌టియుసి నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ భవన్‌లో టిఎన్‌టియుసి సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ అధ్యక్షులు ఎంకె.బోస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, టిఎన్‌టియుసి మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకె.బోస్ మాట్లాడారు. అనంతరం సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను కలిశారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సాధించిన లభాలను ప్రకటించాలని అన్నారు. కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు టి.మణిరామ్‌సింగ్, గద్దెల నారాయణ, ముదిగంటి దామోదర్ రెడ్డి, కొండి శ్రీనివాస్, బొల్లు మల్లయ్య, టి.స్వామి, బంటు వెంకటేశ్వర్లు, టిజికె మూర్తి, అజ్మీరా రాజు నాయక్, దుర్గా ప్రసాద్, న్యాతాల రామిరెడ్డి, బిఆర్.సుబ్రమణ్యం, మోహన్‌రావు, దామోదర్ రెడ్డి, కె.రాంబాబు, టి.మణిరాం సింగ్, నిమ్మకాయల ఏడుకొండలు, పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్, సుందిళ్ల స్వామి, వివి రత్నాకర్ రావు, వై.జగదీష్, మన్నె బుచ్చయ్య తదితరులున్నారు.

## ప్రతిభ కనబరిచిన గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




నేషనల్ స్టూడెంట్ పర్యావరణ క్విజ్ కాంపిటీషన్ (ఎన్ఎస్‌పిసి 2025)లో పెద్దపల్లి జిల్లా కేంద్రంకు చెందిన గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మినిస్ట్రీ అఫ్ ఎడ్యుకేషన్ నుంచి విడుదలైన ఎన్ఎస్‌పిసి 2025 పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా గాయత్రి కళాశాల విద్యార్థులు సుమారు 100కు పైగా క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని ఎన్ఎస్‌పిసి 2025 సర్టిఫికెట్స్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని సర్టిఫికెట్స్‌ని అందించి, అదే విధంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులను ఉద్దేశించి రెగ్యులర్‌గా కళాశాలకు హాజరైనప్పుడే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని, అలాగే డిగ్రీ సబ్జెక్ట్స్ కాకుండా కాంపిటీటివ్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ చేయడానికి అవసరమైన ౕనైపుణ్యాలు, పెంపొందించుకోవడానికి డిగ్రీ మంచి ప్లాట్ ఫామ్ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, నాక్ కో ఆర్డినేటర్ శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని గొల్లపల్లి, ఇబ్రహీం నగర్ సెక్టార్ల పరిధిలోని రాఘవపట్నం, తిరుమలాపూర్, శ్రీరాముల పల్లె అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు జ్యోతి, జానకి ల ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటిగా బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని మంచి పోషకాలు కలిగిన ఆహారం తల్లి తీసుకోవడం వల్ల తల్లికి ,బిడ్డకు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఏఎన్ఎం బుజ్జమ్మ, లక్ష్మి ,అంగన్వాడి టీచర్లు వి రమాదేవి, ఎస్ రమాదేవి, జలజ, హరిత, ఆయా రమ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి విక్రమ్, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఏపీఎంగా రవి వర్మ బాధ్యతలు స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల సెర్ప్ ఏపీఎంగా రవి వర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గత పది సంవత్సరాల నుంచి పెగడపల్లి మండలంలో విధులు నిర్వహించిన ఏపీఎం సమత కోరుట్ల కు బదిలీ కాగా, కరీంనగర్ నుండి పెగడపల్లికి బదిలీపై వచ్చిన రవి వర్మ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏపీఎంకు సెర్ప్ సీసీలు ,వివోలు శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లపల్లి ఏపిఎంగా విమోచన బాధ్యతలు స్వీకరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల సెర్ప్ ఏపీఎం గా విమోచన బాధ్యతలు స్వీకరించారు. గొల్లపల్లి లో ఏపిఎంగా పది సంవత్సరాలు విధులు నిర్వహించిన త్రివేణి బదిలీలలో భాగంగా జగిత్యాల డిఆర్డీఏ కు బదిలీపై వెళ్లారు.మెట్ పల్లి రూరల్ నుండి గొల్లపల్లి సెర్ప్ ఏపిఎం గా విమోచన బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సీసీలు,మండల సమాఖ్య సిబ్బంది, కార్యవర్గ సభ్యులు,గ్రామ సంఘం సహాయకులు,వివిధ గ్రామాల కార్యవర్గ సభ్యులు నూతన ఏపీఎం కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన రౌతు రేష్మిత గుండె సంబంధిత సమస్యతో ఇటీవల కన్నుమూసింది. మృతురాలి కుటుంబ ధీనస్థితిని తెలుసుకున్న ముత్తారం మండలానికి చెందిన ఉపాధ్యాయులు రౌతు రష్మిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రౌతు రేష్మిత తండ్రి రౌతు రాజుకు 26వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులకు రౌతు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీ అయిన పోలిస్ సిబ్బందికి సన్మానం

*నర్సంపేట, ఆగష్టు 4, ప్రభాతవార్త*

పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మంద బాబు గారు ఏ ఎస్ఐ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి బదిలీ కావడం జరిగింది. అదే విధంగా ఇటీవల జరిగిన కానిస్టేబుళ్ల బదిలీల్లో భాగంగా నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 5 గురు కానిస్టేబుళ్ళు ఆరే. కృష్ణ, గంగుల. శ్రీనివాస్, బొక్కల. శ్రీనివాస్, భూసని స్వామి, కోట. రాజు వరంగల్ కమిషనరేట్ లోని వివిధ పోలీసు స్టేషన్ లకి బదిలీ కావడం జరిగింది. వీరందరినీ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి సార్, ఎస్ఐ లు, తోటి సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు.

## పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరం

**- ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్**

**- ముత్తారంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

ముత్తారం, ప్రభాతవార్త.



పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని, ప్రజలు అత్యవసర సమయంలో పోలీసుల సహాయాన్ని పొందాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సహాయం కోసం 100కు డయల్ చేయాలన్నారు. దీంతో దగ్గరలో ఉన్న బ్లూకోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధిలో అక్కడకు చేరుకుంటారని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, చిన్ని చిన్న రోడ్డ సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కొల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా సైబర నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరఫరా చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్, రాజ్‌కుమార్, సుమంత్ రెడ్డి, హోంగార్డు గోపాల్ ఉన్నారు.

## బిసిల కోసం కొట్లాడిన నాగుల మల్లయ్య

**- బిసి రిజర్వేషన్లకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీకి వెళ్తున్నాం**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- నాగుల మల్లయ్య పురస్కార అవార్డుల ప్రదానోత్సవం**

వేములవాడ, ప్రభాతవార్త:



ఆనాటి కాలంలోనే బిసి కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి నాగుల మల్లయ్యని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును పొందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌కు అవార్డును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు మూడు రోజుల పాటు వివిధ రూపాల్లో విజ్ఞాపనలతోపాటు నిరసనలు తెలుపనున్నట్లు తెలిపారు. తెలంగాణలో రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని, అసెంబ్లీలో ఆమోదింపజేసి నైన్త్ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రానికి పంపించడం జరిగిందని, కాలయాపన జరుగుతుండటంతో ఆర్డినెన్స్ తీసుకు వచ్చిన ఆమోదింపజేయలేదని కేంద్రంపై ఆయన మండిపడ్డారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*దుగ్గొండి, ఆగష్టు 4, ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు ప్రతి ఇంటికి వెళ్లి చేయాలన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి ఫారసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎం రజిత, కత్తి సరస్వతి, ప్రభావతి, సునిత, ఆశా కార్యకర్తలు, సునిత, సరళ, శ్రీమాత, రమ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## శివాలయాల్లో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



శ్రావణమాసం సోమవారం పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు అక్కపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. స్థానిక భక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు స్వామివారికి మంత్ర పుష్పం, హారతి, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా శివాలయాల్లో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

## నేడు గుల్లకోటలో రైతు నేస్తం కార్యక్రమం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ ఫామ్ లో యాంత్రికరణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు శాస్త్రవేత్తలు తగిన సలహాలు సూచనలు ఇస్తారని, ఈ అవకాశాన్ని గుల్లకోట క్లస్టర్ పరిధిలోని రైతులు వీక్షించి, వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఒక ప్రకటనలో కోరారు

## చిన్నారులకు తల్లిపాలు శ్రేయస్కారం

పెగడపల్లి, ప్రభాతవార్త:



తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కారమని , పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్ర పేర్కొన్నారు . మండలంలోని కీచులాటపల్లి గ్రామంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లింగంపల్లి పద్మ, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ పీహెచ్‌సీలో సిబ్బం ది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మం దులు ఇచ్చే గదిని, అందు బాటులో ఉన్న మందు లను పరిశీలించారు. దవా ఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివ రాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖా నల్లో పేర్లు నమోదు చేసుకు నేలా చూడాలని, ఇక్కడ అందు తున్న సేవలు, వసతులపై అవగాహన కల్పిం చాలని నిరంతరం పరీక్షలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశిం చారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్స హించాలని పేర్కొ న్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి,సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు

### -పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
### -కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని ఎస్సారెస్పీ గార్డెన్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణానికి చెందిన 24 వార్డుల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి లబ్ధిదారునికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకొని ప్రతి ఒక్క లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అలాగే పాత రేషన్ కార్డులో పిల్లల పేరు లేని వారిది కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసిందని, మెట్పల్లి పట్టణం 24 వార్డులలో 2370 నూతన రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల రుణ మాఫీ ,రైతు బంధు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొ న్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేస్తుందని బడుగు బలహీన వర్గాల బీసీ రిజర్వేషన్ కొరకు 42. శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్,మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తిపిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,పూదరి నర్సా గౌడ్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, కాజా అజీమ్,పొట్ట రాజేశ్వర్, తిరుపతిరెడ్డి,గాజా రాజారెడ్డి,బత్తుల లక్ష్మణ్ ,భరత్, జాకీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తున్నాం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు డిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు మూడు రోజుల పాటు నిరసనగా తెలుపనున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో వెల్లడించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలో సై అంటూనే కేంద్రంలో నై అంటున్న బిజెపి నాయకుల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అసెంబ్లీలో ఆమోదింప చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని కాలయాపన జరుగుతుండడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఆమోదింప చేయలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మూడు రోజులపాటు ఢిల్లీలోనే ఉంటూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదం చేసేలా నిరసనలు తెలుపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, బొప్ప దేవయ్య, స్వరూప తదితరులు ఉన్నారు .



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### -నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### -జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన. గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గిరిజన తండా గ్రామాలలో గిరిజన హాస్టల్ విద్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్. గిరిజన తండాల గ్రామాలలో గిరిజన హాస్టల్ విద్యాలయాలలో అభివృద్ధి పనులపై సీసీ రోడ్లు.డ్రైనేజీలు , తాగునీటి వసతులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్. ఇంకా ఏవైనా మిగిలిన పనులు ఉన్నట్లయితే రెండు.రోజుల్లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ కార్యక్రమంలో డిటిఓ గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, డిసి సంపత్, ఎంపీడీవోలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నత్త నడకన కల్వర్టు నిర్మాణ పనులు

### ◆ఇబ్బందుల్లో విద్యార్థులు ప్రయాణికులు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డులో ఉన్న లో లెవెల్ కల్వర్ట్ శితలావస్థలో చేరుకోవడంతో గత 3 రోజుల క్రితం కాంట్రాక్టర్ నూతన కల్వర్టు నిర్మించడానికి పనులు ప్రారంభించాడు కానీ గత మూడు రోజుల నుండి నత్తనడకన పనులు జరుగుతున్నాయి అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ నిరక్ష్యంతో పనులు నత్తనడకన నడుస్తున్నాయి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు విద్యార్థులకు ఇబ్బందిగా మారింది నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్డు నుండి 2 కిలోమీటర్ల దూరం నడుస్తూ మండల కేంద్రానికి వస్తున్నారు విద్యార్థులకు చాలా ఇబ్బంది పడుతూ వస్తున్నారు ప్రయాణికులు నిమ్మ పెల్లి గ్రామ శివారు నుండి సిరిసిల్లకు వెళ్తున్నారు కానీ ఆర్టీసీ బస్సులు రాక చాలా ఇబ్బంది పడుతున్నారు ఇకనైనా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలగజేసుకొని వెంటనే కల్వాట్ నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా చూసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ బస్సులు మండల కేంద్రానికి వచ్చే విధంగా చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు

# బాలమ్మ దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో సోమవారం రోజున బాలమ్మ దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్య క్ర మానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో గ్రా మ నాయకులు ప్రజ లు భక్తులు పాల్గొ న్నారు

## విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన బందారపు యాదగిరి గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



విద్యారత్న నేషనల్ అవార్డు 2025 సంవత్సరానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చే రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు, అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాధే వెంకటేశం, కనుకుంట్ల విజయకుమార్, మకర అజీత్ కుమార్ తదితరులున్నారు. జాతీయస్థాయి విద్యారత్న అవార్డు రావడం పట్ల విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. 32 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న సేవలు గాను స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు రావడానికి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామగుండం ట్రస్మా నాయకులు, అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్‌కు విద్యారత్న నేషనల్ అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు.

## లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోండి

ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నేతల వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండలంలోని లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ వినతి సమర్పించారు. లిటిల్ మోడల్ స్కూల్ పాఠశాల నిర్మాణ పనులు పూర్తికాకుండానే విద్యాబోధన నిర్వహిస్తున్నారని, దీనివల్ల అక్కడ చదివే విద్యార్థులకు ఈ వర్షాకాల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అంతేకాకుండా ఎడతెరపిలేని వర్షాలు పడితే ఇప్పుడే నిర్మిస్తున్నటువంటి భవన తరగతి గదులు కూలిపోయే అవకాశం ఉందని, దాంతో విద్యార్థులు సతమతమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. అలాగే ఈ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా రెండున్నర సంవత్సరాల పిల్లలను అడ్మిషన్ చేసుకుంటున్నారని, కనీసం పిల్లలను చూసుకోవడం కోసం కేర్ టేకర్స్‌ను కూడా నియమించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. వెంటనే లిటిల్ మోడల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేదని, ఇప్పటికైనా పాఠశాలపై విచారణ జరిపి పాఠశాల యాజమాన్యంపై, విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

## నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ డి.వేణుకు వినతి పత్రాన్ని సమర్పించారు. మంథని మండలం కూచ్‌రాజ్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబం నక్క శేఖర్, నక్క వివేక్‌ల తండ్రి అశాలుకు మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 53/అ1/1/1లో ఒక ఎకరం విస్తీర్ణం భూమి నక్క పోచం తండ్రి ఆశాలు పేరిట పట్టాదారు పాసు పుస్తకం భూమి యజమాని హక్కు పత్రం పొంది ఉన్నప్పటికీని గత కొన్ని సంవత్సరాలుగా అదేగ్రామానికి చెందిన అప్పాల అశోక్ అనే వ్యక్తి భూమిని సాగు చేసుకుంటూన్నారని తెలిపారు. అయినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని హద్దులు వేసి భూమి ఇచ్చినప్పటికినీ మీకు భూమి ఎక్కడిదంటూ బాధితులు నక్క శేఖర్, నక్క వివేక్‌లను బూతులు తిడుతూ కొడవళ్లు, గొడ్డలతో బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అధికారులు సర్వే చేసి భూమి ఇప్పించినప్పటికీ కూడా ఆ భూమిలోకి రాకుండా చంపుతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి అప్పల అశోక్, వారి కుటుంబంపైన చట్టరిత్య చర్యలు తీసుకొని భూమి అప్పగించి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు మంథని లక్ష్మణ్, బూడిద గణేష్, సీపెల్లి రవీందర్, ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, జిల్లాల ప్రశాంత్ తదితరులున్నారు.

## సింగరేణి ఫారెస్ట్ డిజిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిజ్మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సింగరేణి ఫారెస్ట్ డిజిఎం హరి నారాయణను నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిజ్మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. సింగరేణి ఫారెస్ట్ డిజిఎంగా బాధ్యతలు స్వీకరించిన హరినారాయణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మషబతుల పవన్, నల్గొండ సతీష్ తదితరులున్నారు.

## లింగాపూర్ మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలంలోని లింగాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపులలో మిగిలున్న సీట్లకు ఈ నెల 5 నుంచి 15 వరకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ పీ.సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు

## ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కోసం కోనరావుపేట గ్రామానికి చెందిన మల్లారపు అంజమ్మ రాజనర్సయ్య (టిఎస్ జెన్కో రిటైర్డ్ ఉద్యోగి), వారి కుమారులు, కోడళ్ళు, మనువలు, మనువరాళ్ళు, ఉద్యోగ రిటైర్మెంట్ సందర్భంగా మన దేవస్థానానికి 25,116/ రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కావున వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, ప్రసాదించాలని స్వామిని వేడుకున్నారు.

## శ్రీ హరిహర దేవాలయంలో హోమాలు

పాల్గొన్న ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



శ్రావణమాసంను పురస్కరించుకుని ఎన్టీపీసీలోని శ్రీ హరిహర దేవాలయంలో సోమవారం మహా మృత్యుంజయ హోమం, రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమాల్లో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా రాఖీ సమంతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఎన్టీపీసీకి చెందిన పలు డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఎగ్జిక్యూటీవ్ అసోసియేషన్, గుర్తింపు సంఘం నాయకులున్నారు.

## కేజీ వీల్ తో ట్రాక్టర్స్ రోడ్ ఎక్కినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు

జూలపల్లి, ప్రభాతవార్త:




జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో కేజీ వీల్స్ వేసుకొని రోడ్డుపై వెళ్తున్న పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ నవీన్ (27) తన యొక్క జాన్డీర్ ట్రాక్టర్ బి నెంబర్. ఏపీ15 ఏజెడ్ 6309 ను పెద్దాపూర్ గ్రామ శివారులో ఆర్ అండ్ బి రోడ్డు పై కేజీ వీల్స్ వేసుకొని నడుపుతూ వెళ్తుండగా జూలపల్లి పోలీసు వారు పట్టుకొని తగిన చర్యలు తీసుకొనుట గురించి జూలపల్లి ఎమ్మార్వో కి అప్పగించారు. ఈ సందర్భంగా జూలపల్లి ఎస్సై సిహెచ్.సనత్ కుమార్ మాట్లాడుతూ కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం రోడ్లు నిర్మిస్తుండగా కొంతమంది అట్టి రోడ్లను కేజీ వీల్స్ వాడుతూ ధ్వంసం చేస్తున్నారని మండలంలోని ట్రాక్టర్ యజమానులు ఎవరైనా గాని కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపైకి ఎక్కితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేజీవిల్ ట్రాక్టర్స్ యజమానులు రోడ్డు ధ్వంసం కాకుండా ఉండేందుకు ఇనుప లేదా రబ్బరు వెడల్పు పట్టీలు చేసుకుని కేజీ వీల్స్ కి ధరించినట్లయితే రోడ్డు ధ్వంసం కాకుండా ఉంటుందని సూచించడం జరిగింది.